

2లో...

## పరీక్షా సమయంలో విద్యార్థులు ఆందోళనకు గురి కాకుండా చూడాలి

- విద్యార్థులు పరీక్ష సెంటర్‌లకు సకాలంలో చేరే విధంగా ఏర్పాట్లు చేయాలి
- పరీక్షా కేంద్రాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి
- ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి
- టెలీకాన్ఫరెన్స్‌లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 45




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 02, ఏప్రిల్ 2023 16 పేజీలు


## పోషకాల బియ్యం పంపిణీకి..

# చర్యలు



- ఈ నెల నుంచే రాష్ట్ర వ్యాప్తంగా అమలు
- బియ్యంలో పోషకాలు మిళితం

**ఖమ్మం, ప్రభాతవార్త :** ఈ నెల నుండి రాష్ట్ర వ్యాప్తంగా పోషకాల బియ్యాన్ని పంపిణీ చేసేందుకు రాష్ట్ర పౌరసరఫరాల అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పోషకాల బియ్యాన్ని నేరుగా గోదాముల నుండి డీలర్లు తీసుకుని ప్రజలకు అందజేయనున్నారు. పోషకాలను మిళితం చేసి బలవర్థక బియ్యం(పోర్టిఫైడ్) కార్డుదారులకు అందించనున్నారు. ప్రభుత్వంపై అదనపు భారం పడుతున్నప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా ఒకవైపు కేంద్ర ప్రభుత్వం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నాయి.



దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి నిత్యవసర వస్తువుల పంపిణీ నిమిత్తం ప్రజా పంపిణీ వ్యవస్థను(పిడిఎస్) ప్రవేశపెట్టారు. గ్రామాల్లో ఎంతో మంది పేదలు ఉన్నారు. దేశవ్యాప్తంగా దారిద్ర్యరేఖకు దిగువన 40

వివరాలు 2 లో..




2 లో..

## 'గూడెం' మున్సిపాలిటీలో..

# గందరగోళం

- హవ్వా... డస్ట్‌బిన్‌లో అవినీతా
- రూ.150 కోట్ల క్వాలిటీ కంట్రోల్ టెండర్‌పై పలు అనుమానాలు
- అధికారులే అవినీతికి పాల్పడితే ఎలా
- లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి
- విజిలెన్స్ అధికారులు విచారణ జరపాలి
- మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించిన కౌన్సిలర్లు


**కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 1 – ప్రభాతవార్త:** "అసలు ఏం జరుగుతుందో తెలియకుండా ఎంత జాగ్రత్త పడినా కానీ అసలు విషయం బయటికి రాక మానదు... ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడు" అంటూ మన పూర్వీకులు చెప్పిన సామెత నిజమనే అనిపిస్తుంది అధికారుల తీరును చూస్తుంటే.. ఎందుకంటే అధికారులే అవినీతికి పాల్పడితే ఇక ఎవరు పసిగడతారని ప్రజా ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. జిల్లాకేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీలో గందరగోళం నెలకొంది. ఒకటి కాదు రెండు కాదు... వందలు కాదు వేలు కాదు... కనీసం లక్షలు కూడా కాదు... ఏకంగా కోట్ల రూపాయల టెండర్‌కే అధికారులు టార్గెట్ ఫిక్స్ చేశారు. రూ.150 కోట్ల క్వాలిటీ కంట్రోల్ టెండర్‌పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇదంతా ఎవరు చేస్తున్నారా అని ఆలోచిస్తే మాత్రం... అదంతా అధికారులకే చెందుతుందని చెప్పక తప్పదంటూ ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు చెప్తున్నారు.



## దెబ్బతిన్న పంటలపై సమగ్ర నివేదికలు అందజేయాలి

- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్

16లో...





- మిల్లర్లకు కాసులు కురిపిస్తున్న వరిపొట్టు
- 1200ల బస్తాలకు ఒక లారీ వరిపొట్టు లభ్యం
- వరిపొట్టుకు ఆంధ్రాలో భారీగా డిమాండ్

# వరిపొట్టు @ లక్ష

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** అది ఊకనే (వరిపొట్టు) కదా అని రైతులు అనుకోవచ్చు ... ఆ వరిపొట్టే నేడు మిల్లర్లకు కాసుల వర్షం కురిపిస్తుంది. ఒక లారీ లోడ్ వరిపొట్టు లక్ష రూపాయల వరకు ధరను ఇచ్చి మిల్లర్ల వద్ద కొనుగోలు చేస్తున్నారంటే ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇటీవల వరిపొట్టుకు ఆంధ్రప్రదేశ్‌లో భారీగా డిమాండ్ పెరగడంతో ఆంధ్ర నుండి పలు ఊక లారీలు భద్రాచలం డివిజన్‌లోని పలు రైస్ మిల్లుల వద్దకు వచ్చి లారీ ఊక లోడ్‌కు సుమారు లక్ష రూపాయలు చెల్లించి తీసుకుని వెళ్తున్నారు. దీంతో మిల్లర్లకు కాసుల వర్షం కురుస్తుంది.

గతంలో అంటే కరోనా సమయంలో ఊకకు పెద్ద డిమాండ్ లేకపోవడంతో రైస్ మిల్లుల వద్ద గుట్టలుగా పేరుకుపోయి మిల్లర్లకు రైస్ మిల్లు నడిపేందుకు అడ్డుగా తయారవ్వడంతో మిల్లర్ల స్వయంగా ఊకను తొలగించే సంఘటనలు చోటుచేసుకున్నాయి. కానీ గత కొంత కాలంగా

## పోషకాల బియ్యం పంపిణీకి చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

శాతం మంది పేదలు ఉండడంతో వారి సంక్షేమం దృష్ట్యా ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించారు. 1960లో తీవ్రమైన ఆహార కొరత నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ ఉద్భవించింది. ఆహార ధాన్యాల ధరల పెరుగుదల, నియంత్రణకు, పట్టణ, గ్రామీణ వినియోగదారులకు ఆహార ప్రాధాన్యతను నిర్ధారించేందుకు పిడిఎస్ తోడ్పడుతుంది. హరిత విప్లవం తరువాత జాతీయ వ్యవసాయ ఉత్పత్తి పెరిగినందున 1970 - 80 మధ్య కాలంలో గిరిజన ప్రాంతాలు పేదరికం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలందరికీ తెల్లరేషన్ కార్డులు జారీ చేసి నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రంలో గతంలో బియ్యంతో పాటు పామాయిల్, కిరోసిన్, పంచదార, గోధుమలు తదితర నిత్యావసర వస్తువులు అందజేశారు. ప్రస్తుతం బియ్యానికే పరిమితమైంది. ప్రతి నెలా తెల్లరేషన్ కార్డులు కలిగిన వినియోగదారులు బియ ్యం మాత్రమే తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రేషన్‌కార్డుదారులకు పోషకాల బియ్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పోషక లోపాలను అధిగమించేందుకు గాను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బలవర్ధక బియ్యం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాల్లో పోషకాల బియ్యం పంపిణీ అమలు జరుగుతుంది. ఏప్రిల్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా పోషకాల బియ్యాన్ని పంపిణీ చేసేందుకు రాష్ట్ర పౌరసరఫరాల అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పోషకాల బియ్యాన్ని నేరుగా గోదాముల నుండి డీలర్లు తీసుకుని ప్రజలకు అందజేయనున్నారు. పోషకాలను మిళితం చేసి బలవర్ధక బియ్యం(పోర్టిఫైడ్) కార్డుదారులకు అందించనున్నారు. ప్రభుత్వంపై అదనపు భారం పడుతున్నప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా ఒకవైపు కేంద్ర ప్రభుత్వం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నాయి. 2023 సంవత్సరాన్ని అ ంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించారు. పోషక అభియాన్ పేరున పోషక పక్షం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పోషక లోపాల నివారణకు ఆరోగ్యవంతంగా ఉండేందుకు ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నారు. పౌష్టికాహార ప్రాధాన్యత రాగులు, సజ్జలు, జొన్నలు, పండ్లు, ఆకుకూరలు తదితర ఆహార అలవాట్లు చేసుకుంటే శరీరంలో పోషకాలు పెరగడంతో పాటు ఆరోగ్యవంతంగా ఉండవచ్చు. పౌష్టికాహారాన్ని తీసుకున్నప్పుడే జీవిత కాలం పెరుగుతుంది. లేని పక్షంలో లైఫ్ టైమ్ తగ్గే అవకాశాలు ఉన్నాయి. మంచి ఆహార అలవాట్లు మానవుల అభివృద్ధికి తోడ్పతుంది. ఈ నేపథ్యంలోనే 2023 సంవత్సరంలో రేషన్ కార్డులు ఉన్నవారందరికీ పోషకాల బియ్యం సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఎఫ్‌సిఐకు ఇచ్చే ఉప్పుడు బియ్యంలోనూ పోషకాలను మిళితం చేసి ఇవ్వాలని నిర్ణయించారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, జింకు, ఇతర బి కాంప్లెక్స్ విటమిన్లను పలుచటి ముక్కలుగా తయారు చేసి బియ్యంలో తగిన మోతాదులో పలుచటి ముక్కలను కలిపి బలవర్ధక బియ్యంగా తయారు చేస్తారు. మానవుల్లో పోషక లోపాలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత ్వం తీసుకున్న నిర్ణయాన్ని రేషన్‌కార్డు కలిగిన వారు స్వాగతిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పోషకాల బియ్యం పంపిణీకి చర్యలు చేపట్టంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదొక మంచి పరిణామమంటున్నారు.

## 'గూడెం' మున్సిపాలిటీలో గందరగోళం

**(మొదటి పేజీ తరువాయి..)**

రూ.150 కోట్ల వర్కులకు గాను ఇందుకు క్వాలిటీ కంట్రోల్‌ను చెక్ చేసేందుకు కంపెనీలను పిలిచారు. వారికి నచ్చిన సంస్థలకే కట్టబెట్టారు. ఎలిజిబుల్ లేదు అంటూ సాకులు చూపిస్తు ఆఫ్ లైన్‌లోనే టెండర్లు పిలిచారు. అసలు ఆన్‌లైన్ చేయాల్సి ఉంది. కానీ ఆఫ్‌లైన్‌లోనే చేశారు. అసలు టెండర్ ఓపెన్ చేయకుండానే రిజెక్టు చేసి కేవలం తమకు అనుకూలంగా ఉన్న కంపెనీకే టెండర్‌ను కట్టబెట్టారు. డస్ట్ బిన్‌లో కూడా అవకతవకలు కూడా జరిగాయి. రూ.15 లక్షల వ్యయంతో ఒక కాంట్రాక్టర్ ద్వారా డస్ట్‌బిన్‌లను తెప్పించారు. ఇందులో కూడా సుమారు రూ.6 లక్షల వరకు మోసం చేసినట్లు తెలుస్తోంది. అధికారుల తీరుపై అధికార పార్టీ కౌన్సిలరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

**- అధికార పార్టీ కౌన్సిలర్లకు ఎగనామం...**

కొత్తగూడెం మున్సిపాలిటీలో అధికార పార్టీ కౌన్సిలర్లకు తెలియకుండానే అధికారులు తమకు నచ్చిన వారికి, తమకు భారీగా పర్సంటేజీలు ఇచ్చే వారికే టెండర్లు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమను అవమాన పర్చేలా అధికారుల తీరు ఉంటోందని, అసలు అధికార పార్టీ కౌన్సిలర్లు అంటే అధికారులు సరైన మర్యాద ఇవ్వడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే క్వాలిటీ కంట్రోల్ టెండర్ పేరుతో జరిగిన అవినీతి, అక్రమాల్లో, డస్ట్‌బిన్‌ల కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తే అసలు వాస్తవాలు బయటపడతాయంటూ కౌన్సిలర్లు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**- విజిలెన్స్ అధికారులు విచారణ జరపాలి**

కొత్తగూడెం మున్సిపాలిటీలో అధికారులు చేస్తున్న అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. కౌన్సిలర్లు బీమా శ్రీవల్లి, రావి మమత, సహారా బేగం, మోరె రూప, బీఆర్ఎస్ నాయకులు బీమా శ్రీధర్, యూసుఫ్, రావి రాంబాబులు నిరసనలో పాల్గొన్నారు. క్వాలిటీ కంట్రోల్ టెండర్ల విషయంలో అసలు ఒక టెండర్ కవర్‌ను ఓపెన్ చేయకుండాను రిజెక్టు చేయడం ఏంటని, తమకు నచ్చిన కంపెనీకి టెండర్‌ను ఇచ్చి భారీగానే రూ.15 లక్షల వరకు కమీషన్ తీసుకున్నట్లు



వారు ఆరోపించారు. అధికారులు ఒంటెద్దు పోకడలకు అడ్డుకట్ట వేయాలని, అవసరమైతే కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని, అసలు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**- ఎవరైతే ఎలిజిబుల్ ఉన్నారో వారికే ఇచ్చాం : కమిషనర్ రఘు, కొత్తగూడెం మున్సిపాలిటీ**

క్వాలిటీ కంట్రోల్ టెండర్ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదు. ఎవరైతే అర్హులు ఉన్నారో వారికే టెండర్ ఇచ్చాం. అయినా కౌన్సిలర్లకు అనుకూలమైన వారికి ఇవ్వలేదని వాళ్లు రాద్ధాంతం చేస్తున్నారు. ఎలిజిబుల్ ఉన్న వారి టెండర్లనే ఓపెన్ చేస్తారు. ఫస్ట్ స్టేజ్‌లోనే రిజెక్టు అయిన వాటిని రెండో స్టేజ్‌లో ఎలా ఓపెన్ చేస్తారు. ఇది కూడా వారికి తెలియదా. అవినీతి జరిగిందంటే ఎలా. నియమ నిబంధనలను అనుసరించే టెండర్లను ఇచ్చాం. స్థానికంగా ల్యాబ్ ఉండాలనే నిబంధనతో టెండర్‌లో పాల్గొనాల్సి ఉంటుంది. అలా ల్యాబ్‌లు ఉన్న వారినే టెండర్‌లో పాల్గొనాలని చెప్పాం. కానీ ల్యాబ్ లేకపోయినా టెండర్ ఇవ్వమంటే ఎలా ఇస్తాం. వారికి అనుకూలమైన వారి టెండర్ ఓపెన్ కాకపోవడంతో ఇలా చేస్తున్నారు.





## వరిపొట్టు @ లక్ష

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆంధ్రలోని పలు ఫ్యాక్టరీలకు ఊక అవసరం పడడంతో వరిపొట్టుకు భారీగా డిమాండ్ పెరిగింది. 12 బస్తాల వడ్లను మిల్లులో పడితే ఒక లారీ పొట్టు తయారవుతుంది. ఆంధ్రలోని పలు ఫ్యాక్టరీలు అయినా ఇటుక ఫ్యాక్టరీ, తవుడు ఫ్యాక్టరీ, పలు బాయిలర్‌ల ద్వారా ఫ్యాక్టరీలు నడిపే వారికి ఈ ఊక ఎంతో ఉపయోగకరంగా మారింది. దీంతో ఆంధ్ర నుండి పలు లారీల ద్వారా భద్రాచలం డివిజన్‌లోని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల నుండి ఊక పొట్టును తరలిస్తున్నారు. ఊక పొట్టుకు ఇంత ధరను మునుపెన్నడూ మిల్లర్లు చూడలేదు.

**-రైతులు వదిలేసిన పొట్టుకు లభ్యపడుతున్న మిల్లర్లు**

మిల్లర్లకు ఊక పొట్టు రైతులు తీసుకువచ్చిన ధాన్యం వలన రైతులు వదిలేసిన పొట్టుకు మిల్లరకు కాసుల వర్షాన్ని కురిపిస్తున్నాయి. రైతులు మిళ్ళుల వద్దకు తీసుకువచ్చిన ధాన్యాన్ని పట్టేందుకు మిల్లులో బస్తాకు ఒక నిర్ణీత రేటును చెల్లిస్తుంటారు. ధాన్యం ద్వారా వచ్చిన పొట్టును మిల్లు వద్దే వదిలేసి వెళ్తుంటారు. రైతులు వదిలేసిన పొట్టుకు ఇంత ధర పలుకుతుందని ఎవ్వరూ ఊహించి ఉండరు. ఏది ఏమైనా వరి పొట్టు వలన రైస్ మిల్లర్లకు కాసుల వర్షం కురుస్తుంది.



## పరీక్షా సమయంలో విద్యార్థులు ఆందోళనకుగురికాకుండా చూడాలి

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆ శ్రమ పాఠశాల, గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్ధులందరూ అలాగే లాంగ్ అబ్సెంట్ ఉన్న విద్యార్థులు అందరినీ పిలిపించి వారిలో భయం పోగొట్టి మనోధైర్యాన్ని ఇచ్చి పరీక్షలు రాసే విధంగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం హైదరాబాదులో నుండి 10వ తరగతి పరీక్షల నిర్వహణపై తీసుకోవాల్సిన చర్యలపై ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ క్రిస్టినా జెడ్ ఛాంగ్తు, గురుకులం సెక్రెటరీ రోనాల్డ్ రోస్, ఏడి సర్వేశ్వర్ రెడ్డి తో కలిసి రాష్ట్రంలోని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, సంబంధిత విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల విషయంలో సంబంధిత ప్రధానోపాధ్యాయులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌లు పిల్లలందరూ సకాలంలో వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించాలని, బస్సు వెళ్ళలేని మార్గంలో ఆటో రిక్షాలు ఏర్పాటు చేయాలని, పిల్లల వెంట ప్రత్యేక బాధ్యత గల ఉపాధ్యాయులను వారి వెంట పంపి వారు పరీక్షలు రాయగానే తిరిగి వారి పాఠశాలలకు చేరే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల పట్ల స్పెషల్ మెనోతో ఆహారంతోపాటు వారి ఆరోగ్యం పరంగా కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాలలో మంచినీటి సౌకర్యంతోపాటు విద్యుత్ సౌకర్యం విద్యార్థులు సులభంగా పరీక్షలు రాయడానికి డ్యూయల్ డిస్క్ బల్లలు, ప్రత్యేక మెడికల్ క్యాంపులు అందుబాటులో ఉంచాలని, ప్రస్తుతం వాతావరణం మారుతున్నందున ముఖ్యంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు ప్రతిరోజు పరీక్షా కేంద్రంలో అందుబాటులో ఉంచుకోవాలని, విద్యార్థుల యొక్క ప్రతి ఆశ్రమ పాఠశాల, గురుకుల పాఠశాలలో హెల్త్ సిబ్బందిచే వారికి ఆరోగ్య పరీక్షలు చేయిస్తూ ఉండాలని అన్నారు. విద్యార్థుల యొక్క మెనూ, పిల్లల యొక్క ఆరోగ్య విషయంలో మాత్రం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఈనెల 3 నుండి పరీక్షలు ప్రారంభమవుతున్నందున ఆశ్రమ పాఠశాలలో, గురుకులాల్లో హెచ్ఎం, ప్రిన్సిపాల్‌తోపాటు సెబ్జక్టు టీచర్లు అందరూ విద్యార్థుల వెంటనే ఉండి తరగతి పరీక్షలు బాగా రాసేలా వారిలో స్ఫూర్తి నింపుతూ ప్రతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 10/10 రిజల్ట్ వచ్చేలా చూడవలసిన బాధ్యత సంబంధిత సిబ్బందిపై ఉందని అన్నారు. ఈనెల 3 నుండి ప్రారంభమయ్యే 10 తరగతి పరీక్షలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 39 ఆశ్రమ పాఠశాలలో 1864 మంది, 16 వసతి గృహాలలో 278 మంది, మూడు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ 37మంది, 14 గరుకుల పాఠశాలలో 1075 మంది, మొత్తం 72 ఇన్స్టిట్యూషనల్లో 3254 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 105 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీరిని పరీక్షా కేంద్రాలకు తరలించడానికి ప్రత్యేకమైన అధికారితో పాటు వారికి మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అందుబాటులో ఉంచుతూ వారిని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయడానికి మెడికల్ బృందాలను కూడా పరీక్ష కేంద్రాల దగ్గర ఏర్పాటు చేసి, 83 వాహనాలలో విద్యార్థులను తరలించి పరీక్షలు రాసిన వెంటనే తిరిగి పాఠశాలలో చేరుకునే విధంగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, సబ్జెక్టు టీచర్లును నియమించడం జరిగిందని, పిల్లలు మనోధైర్యంగా పరీక్షలు రాసే విధంగా అన్ని విధాల జాగ్రత్తలు తీసుకున్నామని, తప్పనిసరిగా 10/10 రిజల్ట్ వచ్చేలా కృషి చేస్తామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ మంత్రివర్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ(జనరల్) ఆర్‌సీఓ(గురుకులం) డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఏసీఎంఓ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.'

# సింగరేణికే తలమాణికం " జేవీఆర్ ఓసీ"

## -నూరుశాతం లక్ష్యం పూర్తి చేసిన ఓసీ -కొత్తగూడెం ఏరియాలో 140 లక్షల టార్గెట్‌కు 128 లక్షల ఉత్పత్తి

**-ఏరియాలో 174 కోట్లతో అధికారులు, కార్మికుల క్వార్టర్లు**

**విలేకరులతో సింగరేణి జిఎం రమేష్**



సత్తుపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: సత్తుపల్లి జలగం వెంగళరావు ఉపరితల గని ఈ ఏడాది నిర్దేశించిన బొగ్గు లక్ష్యాన్ని నూటికి నూరుశాతం సాధించి తెలంగాణ రాష్ట్ర సింగరేణికే తలమాణికంగా నిలిచింది. 2022, 23 సంవత్సరానికి గాను 100 లక్షల టన్నుల బొగ్గును నిర్దేశించగా, మార్చి 31 లోగా లక్ష్యాన్ని నూటికి నూరుశాతం పూర్తి చేసి జేవీఆర్ ఓసీ సింగరేణి చరిత్రలో రికార్డు సృష్టించిందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ అన్నారు. సత్తుపల్లి సింగరేణి జిఎం క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో

తన ఏరియా పరిధిలోని ఐదు గనులకు నిర్దేశించిన బొగ్గు లక్ష్యాలను, సంస్థ సరిహద్దు గ్రామాలకు చేస్తున్నటువంటి పనుల వివరాలను జిఎం రమేష్ వెల్లడించారు. కిష్టారం ఉపరితల గనికి 20 లక్షల టన్నులు బొగ్గు టార్గెట్‌ను కేటాయించగా ఈ ఓసి నూటికి నూరుశాతం టార్గెట్‌ను పూర్తి చేసిందని సకాలంలో టార్గెట్ లక్ష్యాలను పూర్తి చేసిన జేవీఆర్, కిష్టారం ఓసీల పీవోలు ఎస్. వెంకటాచారి, నర్సింహారావుల తోపాటు అధికారులు, కార్మికులను సింగరేణి సిఎండి శ్రీధర్ అభినందనలు తెలిపారని ఈ సందర్భంగా జిఎం గుర్తు చేశారు. కొత్తగూడెం ఏరియాలో 140 లక్షల టన్నుల బొగ్గు టార్గెట్ లక్ష్యం కాగా, 128.1లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి బొగ్గు ఉత్పత్తి సాధించిందని అన్నారు. జికె ఓసీకి 5 లక్షల టన్నుల బొగ్గును కేటాయించగా, 5.88 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి 118 శాతం సాధించిందని తెలిపారు. వికె ఓసీ పనులు ప్రారంభించలేదని, బివికే 5వింక్‌లైన్‌లో ఇచ్చిన టార్గెట్ రాలేదని జిఎం చెప్పారు. ఏరియాలోని పై గనులలో ఉత్పత్తి తగ్గడం మూలంగా, సత్తుపల్లిలోని జేజేవీఆర్, కిష్టారం ఓసీలలో బొగ్గు ఉత్పత్తి అత్యధికంగా ఉత్పత్తి అవడంతో పాటు ఈబొగ్గు వల్ల అధిక లాభాలు కూడా సంస్థకు చేకూరుతున్నాయని జిఎం రమేష్ తెలిపారు.

***రూ. 174 కోట్లతో క్వాటర్లు నిర్మాణాలు :***

కొత్తగూడెం ఏరియా పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు, క్వాటర్ల నిర్మాణాలకు సింగరేణి రూ. 174 కోట్లతో నిర్మించ తలపెట్టనట్లు ఆయన చెప్పారు. 3ఇంక్‌లైన్ బంగ్లాల వద్ద 83 ఆఫీసర్ల క్వాటర్ల, మైన్స్ రిస్క్ స్టేషన్ వద్ద 60 ఎంసి టైప్ క్వాటర్లు, రుద్రంపూర్ ఏరియాలో 210 ఎండి టైప్ క్వాటర్లను, సత్తుపల్లి మండలం, కిష్టారం వద్ద 55 ఎకరాలలో 81 క్వాటర్లను దాదాపు రూ.174 కోట్లతో ఈ క్వాటర్లను నిర్మించతలపెట్టినట్లు జిఎం తెలిపారు. జిఎం కార్యాలయం ఉన్నందున ఇక్కడే మూడు స్టోర్స్ (సిమెంట్, ఐరన్) తదితర మెటీరియల్ భద్ర పరిచేందుకు నిర్మిస్తున్నారని తెలిపారు. వచ్చే ఏడాదిలోగా ఇక్కడ అన్ని నిర్మాణ పనులు పూర్తవుతాయని అన్నారు. అలాగే హాస్పిటల్ స్థాయిని కూడా పెంచి ఎక్కువ మంది డాక్టర్లు కూడా వస్తారని, సింగరేణి ప్రభావిత గ్రామాలలో వైద్యశిబిరాలు కూడా నిర్వహించతలపెట్టినట్లు ఆయన తె లిపారు. వెంగళరావు నగర్ కాలనీలో దెబ్బతిన్న 120 ఇళ్లకు ఇంటికి రూ. 1 లక్ష మరియు 1 20 వేలు చొప్పున ఖర్చు చేసి రిపేర్లు చేయించామని, కిష్టారంలో రూ. 1 కోటి రూపాయలతో పంచాయతీ భవనం, సొసైటీ కార్యాలయాలు నిర్మిస్తున్నామని, రేజర్ల వద్ద డైవర్షన్ రోడ్డుకు రూ. 20 కోట్లు ఆర్ అండ్ బి శాఖకు ఇవ్వడం జరిగిందని, రహదారి నిర్మాణపనులు శాశ్వతంగా నిర్మించతలపెట్టినట్లు జిఎం చెప్పారు. ఈ సమావేశంలో జేవీఆర్, కిష్టారం ఓసీల పీవోలు ఎస్. వెంకటాచారి, ఎంవి. నర్సింహారావు,ఏజిఎం పర్సనల్ శామ్యుల్ సుధాకర్, ఏజిఎం (సివిల్) సూర్యనరాయణ, ప్రాజెక్టు ఇంజనీర్‌లు లక్ష్మణమూర్తి, రమణరావు, డిజిఎం యోహాన్, మేనేజర్లు ఎం. వెంకటేశ్వరరావు, బంగారు శ్రీనివాస్, బి. నర్సింహారావు, ఎస్టేట్ మేనేజర్ బుడగం రామకృష్ణ, సినియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, వెల్ఫేర్ అధికారులు దేవదాస్, సంధీప్‌లు పాల్గొన్నారు.

# రైతు ఆధారిత బీమా సౌకర్యాన్ని కల్పించాలి

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే - వేలాది ఎకరాలలో మామిడి, మొక్కజొన్నలకు అపార నష్టం



సత్తుపల్లి,ఏప్రిల్ 1, ప్రభాతవార్త: సత్తుపల్లి నియోజకవర్గంలో పెనుబల్లి, సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు,

మండలాల్లో శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం, గాలిదుమ్ముల ప్రభావంగా వేలాది ఎకరాలలో మామిడి, మొక్కజొన్న, కూరగాయలు, వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. మామిడి రైతులకు చేతికివచ్చిన కాయలు అకాలవర్షం మూలంగా నియోజకవర్గ వ్యాప్తంగా 3 వేల ఎకరాలకు పైగా మామిడి రైతులకు తీవ్ర నష్టం ఏర్పడగా, మొక్కజొన్న సైతం

2వేల ఎకరాలకు పైగా మొక్కజొన్న, వరి 1000ఎకరాలకు పైగా దెబ్బతిన్నట్లు రైతులు పేర్కొంటున్నారు. అకాలవర్షం ప్రభావంగా నియోజవకర్గంలో దెబ్బతిన్న పై పంటలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శనివారం పర్యటించి దెబ్బతిన్ని మామిడి, మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులు ఓదార్చారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అకాలవర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి

నివేధిక ప్రభుత్వానికి పంపించాలని సంబంధిత కారులను ఎమ్మెల్యే సండ్ర కోరారు. నియోజకవర్గంలో పె నుబల్లిలో 1525 ఎకరాల్లో మామిడి 381 మంది రైతులకు నష్టం వాటిల్లగా, వేంసూరులో 785 ఎ కరాలలో 196మంది రైతులకు న ష్టం వాటిల్లగా, కల్లూరులో 256 ఎకరాలలో 64 మంది రైతులకు నష్టం వాటిల్లగా, సత్తుపల్లిలో 168 ఎకరాల్లో 45 మంది రైతులకు నష్టం వాటిల్లగా, ఏన్కూరులో 70 ఎకరాల్లో 15 మంది రైతులకు కొణిజర్లలో 30 ఎకరాలలో 7 మంది రైతులకు దాదాపు 3000 వేల ఎకరాలలో 728 మంది రైతులకు ఈ మామిడి పంటపై దాదాపు రూ. 1500 కోట్లు నష్టం వాటిల్లినట్లు ఉధ్యాన వన శాఖ అధికారి అనసూయ పేర్కొంటున్నారు. వేంసూరు మండలంలో 250 ఎకరాలలో మొక్కజొన్న, చౌడవరం, పల్లెవాడ, లింగపాలెం మర్లపాడులో 200 మంది రైతులకు, సత్తుపల్లి మండలంలో 180 ఎకరాల మొక్కజొన్న, 12ఎకరాలలో నువ్వులు దాదాపు 60 మంది రైతులకు పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయశాఖ అధికారులు శ్రీనివాసరావు, రాంమ్మోహన్‌రావులు పేర్కొంటున్నారు. ఇట్టి పంటలకు కేంద్ర ప్రభుత్వం రైతు ఆధారిత భీమా సౌకర్యం కల్పించి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఎమ్మెల్యే వెంట ఆత్మ చైర్మన్ వనమా వాసు, జిల్లా ఉధ్యానవన శాఖ అధికారి అనసూయ, ఎంపిపి పగుట్లవ వెంకటేశ్వరరావు, మండలపార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గూడ్స్ రైలు ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు



ఎర్రుపాలెం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ వద్ద టిక్కెట్ తీసుకొనడం కోసం ట్రాక్ దాటుతున్న ఎన్టీఆర్ జిల్లా పరిటాల గ్రామానికి చెందిన రైతు ఆకుల పెద్దబాబు(56) గూడ్స్ రైలు ఢీకొనడంతో గూడ్స్ రైలు కిందపడి వ్యక్తికి తీవ్ర గాయాలైయి ప్రాణాపాయ స్దితి నుండి బయటపడ్డారు. వ్యక్తిని హుటాహుటిగా మధిర ప్రభుత్వం ఆస్పత్రికి తరలించగా వ్యక్తి యొక్క ఎడమ చెయ్యి తీవ్ర గాయం కావడంతో అత్యవసర చికిత్స కొరకు విజయవాడ తరలించారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త సోమవారం నుండి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లుమండల విద్యాశాఖాధికారి సత్తెనపల్లి సత్యనారాయణ శనివారం తెలియజేశారు. సాంఘీకసంక్షేమ గురుకుల బాలుర పాఠశాలతో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశామని,, మండలంలోని 5 పాఠశాలల నుండి 282 మంది పరీక్షలకు హాజరవుతారని, ఇద్దరు సూపర్వైజర్లు, ఇద్దరు డిపార్టుమెంటు అధికారులతో పాటు 17 మంది ఇన్విజిలేటర్లు పర్యవేక్షిస్తా రన్నారు.పరీక్షా కేంద్రాల పరిధిలో144 సెక్షన్ అమల్లో ఉంటుందని. పరీక్షా కేంద్రానికి విద్యార్థులు ఉదయం 9.30 ని॥లలోపు రావాలని ఆ తరువాత వచ్చిన వారిని అనుమతించటం జరగదన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రపంచ తెలుగు సాహితీ బ్రహోత్సవాలకు కృష్ణారావుకి ఆహ్వానం




కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: కామేపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మాశిష్టుగా పనిచేస్తున్న కొత్తపల్లి కృష్ణారావు ప్రపంచ తెలుగు సాహితీ బ్రహోత్సవాలకు సంబంధించిన ఆహ్వానం అందుకున్నారు.శ్రీశ్రీ కళావేదిక వారు ఈ నెల 9,10వ తేదీలలో తిరుపతిలో మహతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం శనివారం అందుకున్నారు.శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్ ఆహ్వాన పత్రిక ను కవి, మిమిక్రీ కళాకారుడు, గాయకుడు అయిన కొత్తపల్లి కృష్ణారావుకి పంపించారు.ప్రపంచ తెలుగు సాహితీ బ్రహోత్సవాలకు కృష్ణారావుకి ఆహ్వానం లభించడం పట్ల డాక్టర్ నెల్లూరి చందన,పిహెచ్ఎన్ కళావతి,హెచ్ఇవో బి.దూప్‌సింగ్,ఎల్‌టి కల్లూరి ఉమామహేశ్వరావు,పార్మాశిష్టు సిరాజ్ బేగం,స్టాఫ్ నర్సుపుష్పలత,హెల్త్ సూపర్‌వైజర్ ఎం.రాజు,ఆయుష్ విభాగానికి చెందిన శంకర్,సీనియర్ అసిస్టెంట్ కందిబండ అనురాధ హర్షం వ్యక్తం చేశారు.

## భూ నిర్వాసితులకు నష్టం పరిహారం మంజూరు



సత్తుపల్లి,ఏప్రిల్ 1, ప్రభాతవార్త: సత్తుపల్లి మండలం, యాతాలకుంట గ్రామంలో సర్వే నెంబర్ 78లో 47 ఎకరాలు సీతారామ ప్రాజెక్టులో భూమి కోల్పోవడంతో అట్టి నిర్వాసిత రైతులకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృషితో నష్ట పరిహారం మంజూరు చేయించారు. ప్రభుత్వం గోదావరి జలాలను ఈ ప్రాంత రైతులకు అందించాలనే ఉద్దేశంతో సీతారామప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టింది. ఈ ప్రాజెక్టు పనులలో పై గ్రామానికి చెందిన సర్వే నెంబర్‌లో 47 ఎకరాలు రైతులు భూములు కోల్పోవడంతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి రైతులు తీసుకురావడం జరిగింది. ఎమ్మెల్యే సండ్ర జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ దృష్టికి, మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పై సర్వే నెంబర్‌లో రైతులకు సంబంధించిన 45 ఎకరాలకు ఎ కరానికి రూ 10 లక్షల చొప్పున ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను ఈ సందర్భంగా బాధిత రైతులు ఘనంగా సన్మానించారు.

## టాటా ఏసీని ఢీకున్న లారీ



తల్లాడ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త మొక్కజొన్న లోడుతో ఉన్న లారీ శనివారం వేబ్రిడ్జిలో కాటా వేసుకొని రోడ్డుపైకి వస్తున్న క్రమంలో టాటా ఏసీ వాహనం ఢీకుంది. దీంతో లారీ నుంచి మంటలు వ్యాపించాయి. టాటా ఏసీ వాహనంలో ఉ న్న డ్రైవర్ అందులోనే స్టీరింగ్ వద్ద ఇరుక్కోవడంతో తీవ్ర ఇబ్బంది పడ్డాడు. సమాచారం తెలిసిన ఎస్ఐ సురేష్ తమ పోలీసులు కృష్ణ, లక్ష్మణ, సుధాకర్, బాలాజీల బృందంతో అక్కడకు వెళ్ళి సహాయ చర్య లు తీసుకున్నారు. అయినప్పటికి సత్తుపల్లి, తల్లాడ రహదారిపై గంటకు పైగా ట్రాఫిక్ స్తంభించింది. జెసిబిలను రప్పించి వాహనాలను రోడ్డు నుంచి తొలగించారు. అలాగే డ్రైవర్ షబ్బీర్‌ను ఎంతో నేర్పుతో టాటాఏసి నుంచి బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు.




## జిల్లా జడ్జీని మర్యాదపూర్వకంగా కలిసిన బీబీఏ ప్రెసిడెంట్ దేవదానం

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



కొత్తగూడెం జిల్లా జడ్జీ చంద్రశేఖర్ ప్రసాద్‌ను కొత్తగూడెంలోని వారి కార్యాలయంలో శనివారం భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ప్రసాద్ నూతన కమిటీని అభినందించారు. దేవదానం వెంట కమిటీ సభ్యులు నవీన్, నర్మద, తరుణి, సతీష్, హైకోర్టు న్యాయవాది కృష్ణమాచారి, న్యాయవాదులు పేరాల నాగరాజు, పసుపులేటి రాంబాబు, సున్నం రమేష్, చీమల నరసింహారావు, ఇసంపల్లి శ్రీను, వలవల సురేష్, బూరం రామకృష్ణ, కారం రమేష్‌లు ఉన్నారు.

## ర్రాష గవర్నర్ తమిళిసైని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నేతలు

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



భద్రాద్రి రామయ్య పుష్కర పట్టాభిషేకం కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రథమ పౌరురాలు, గవర్నర్ తమిళసై సౌందరరాజన్‌ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, భద్రాచలం మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా భద్రాచలంకు ఆహ్వానించారు. వీరి వెంట ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ కేశవ్, నాయకులు త్రిప్లెక్స్ చక్రవర్తి, బోడ సత్యనారాయణ, చందు ఉన్నారు.

## ఆర్‌ఏసీఈ భవనాన్ని ప్రారంభించిన టీఎన్‌జీవోస్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో టీఎన్‌జీవోస్ భవనంలో రామయ్య అకాడమీ ఆఫ్ కంపిటేటివ్ ఎగ్జామ్స్ (ఆర్‌ఏసీఈ) వారి ఆధ్వర్యంలో నూతన శిక్షణ భవనంను టీఎన్‌జీఓస్ డివిజన్ అధ్యక్షులు డెక్క నరసింహారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి డి.నరసింహారావు మాట్లాడుతూ.. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజన యువతి యువకులకు ఉద్యోగాలను సాధించేందుకు శిక్షణ ఇచ్చేందుకు గాను ఈ సంస్థను ఇక్కడ తీసుకొచ్చినటువంటి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ … కష్టపడి చదివి వారి యొక్క జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలని, అదేవిధంగా నిరుపేద విద్యార్థులందరికీ కూడా తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు. ఈ.కృష్ణ, రామయ్య అకాడమీ ఆఫ్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ డైరెక్టర్ ఆర్‌పి రెడ్డి, ప్రిన్సిపాల్ కే.ఉషారాణి, ఆర్గనైజర్ వి.వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన సానికొమ్ము

*సారపాక ప్రభాతవార్త:*



టీఆర్‌ఎస్ కేవీ- బీఆర్‌ఎస్‌గా ఏర్పడిన తర్వాత భారత రాష్ట్ర సమితిక అనుబంధ కార్మిక సంఘం అయిన బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాంబాబు చేతుల మీదుగా అఫిలియేషన్ తీసుకున్న తర్వాత శనివారం కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు గంజి రాంబాబు, ఐటీసీ బీఆర్ టీయూ అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి, బొల్లారం బీఆర్‌టీయూ సెక్రటరీ సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఐటీసీలో ఉన్నటువంటి సమస్యల గురించి మల్లారెడ్డితో చర్చించినట్లు తెలిపారు.

## గిరిజనుడి దారుణ హత్య

*చర్ల ప్రభాతవార్త :*



చర్ల మండలంలోని పెదముడిసిలేరు పంచాయతీ పరిధిలోని గీసరెల్లిలో గిరిజనుడు దారుణ హత్యకు గురైయ్యాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి. పెదముడిసిలేరు గ్రామానికి చెందిన బెండబోయిన కన్నారావు(45) వ్యక్తిగత అవసరం నిమిత్తం సమీపంలో అడవిలోకి వెళ్లి వస్తుండగా గాలిదుమారం రావడంతో అదే మార్గంలో ఉన్న గిసరెల్లిలోని మునిగెల కాంతమ్మ ఇంటికి వెళ్లి అరుగు మీద కూర్చుని మాట్లాడుతుండగా కాంతమ్మ కుమారుడు కృష్ణ, కన్నారావుపై ఒక్కసారిగా గొడ్డలితో దాడి చేసి హత్యచేసాడు. దీంతో చుట్టుపక్కల వాళ్లు వచ్చి చూసేసరికి మృతిచెందాడు. కన్నారావును హత్య చేయాల్సిన అవసరం కాంతమ్మ కుటుంబానికి ఎందుకు వచ్చింది. పాత కక్షలు ఏమన్నా ఉన్నాయా లేక మరో కోణంలో హత్య జరిగిందా అన్న విషయంపై గ్రామస్థులు సైతం పెదవి విప్పడంలేదు. కాగా హత్య విషయం తెలుసుకున్న సిఐ అశోక్ సంఘటనా స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు నుండి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ఏఎస్సై సత్యనారాయణ

**-విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్స్‌లు అందజేత**

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలు ఉద్దేశించి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, జామెంరటీ బాక్సులను బూర్గంపహాడ్ ఏఎస్సై సత్యనారాయణ అందజేసి మరోసారి మానవత్వం చాటకున్నారు. విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు అడగకుండానే విద్యార్థులకు సహకారం అందిన ఏఎస్సై సత్యనారాయణకు విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పలు సేవా కార్యక్రమాలకు ఏఎస్సై చేసిన సహాయ సహకారాలు తెలిసినవే. విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఏఎస్ఐ సత్యనారాయణ విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు 10వ తరగతి మొదటి మెట్టు అని, విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకి వన్నె తెచ్చిపెట్టాలని విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని పాఠశాల మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి మొదటి బహుమతి క్రింది విద్యార్థిని ఆకట్టుకునే విధమైన విద్యార్థికి ఉపయోగపేడ విధమైన బహుమతి ఇస్తానని విద్యార్థులను ప్రోత్సహిస్తూ హామీ ఇచ్చారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ముందు గురువుకి మర్యాద ఇస్తే క్రమ శిక్షణ దానంతటే అదే వస్తుందని అన్నారు. హెచ్‌ఎం జాన్సన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై అవగాహన

**-పోషకపక్షం కార్యక్రమంలో సీమంతాలు, అన్నప్రసన్నలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలలో ఉన్న పోషక విలువలపై అవగాహన కార్యక్రమం శనివారం లక్ష్మీనగరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద నిర్వహించారు. పోషకపక్షం కార్యక్రమంలో



బాగంగా ఐసీడీఎస్ సీడీపీవో సలోమి ఆద్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ సరియం రాజమ్మ ముఖ్య అతిధిగా పాల్గొని అవగాహన కల్పించారు. గర్భిణీలు బాలింతలు పోషక ఆహారాన్ని తీసుకోవాలని, చిన్నపిల్లల్లో పోషక విలువలు పెంపొందించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోషకాహారాన్ని అందిస్తుందని సీడీపీవో సలోమి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో సుకన్య, సూపర్‌వైజర్ సహానా సుల్తానా, ఏఎన్‌ఎం లీలాకుమారి, అంగన్‌వాడీ టీచర్‌లు అన్నపూర్ణ, జయలక్ష్మి, నాగలక్ష్మి, శ్యామల, పలువురు గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## మన్యంబంద్ విజయవంతం పట్ల ఆదివాసీ నాయకుల హర్షం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::*

ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాచలం డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశం శనివారం పట్టణ కేంద్రంలో జిల్లా కార్యదర్శి ఉమ్మల దుర్గారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వీ.సీ.దొర పాల్గొని మాట్లాడుతూ .. మార్చి 31,2023న మన్యం బంద్ విజయవంతం చేసిన ఆదివాసీ సంఘాలకు ఆదివాసీ సమాజానికి ధన్యవాదాలు తెలిపారు. గిరిజనేతర కులాలను ఆదివాసీ తెగల ఎస్టీ జాబితాలో చేర్చడానికి ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానం చేయడం ఆదివాసీలను అంతమొందించడమే లక్ష్యంగా భావించి పనిచేస్తున్నాయని ఆరోపించారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు అసెంబ్లీలో చేసిన తీర్మాణాన్ని విరమించుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర ఆదివాసీల ఉద్యమాలు చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆదివాసీ రాజకీయ ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో ఎస్టీ జాబితాలో గిరిజనేతరులను కలిపే తీర్మాణాన్ని దిక్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాయం రాజేష్, తెల్ల నవీన్, సోడే రాఘవయ్య, ఏఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్‌లో ఘనంగా ఎస్ఎస్‌సీ విద్యార్థులకు వీడ్కోలు సభ

*సారపాక ప్రభాతవార్త:*

స్థానిక బ్రిలియంట్ హై స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ నందు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల ఫౌండర్ అండ్ చైర్మన్ బిఎన్ఆర్ మాట్లాడుతూ.. పరీక్షా సమయంలో విద్యార్థులు ఎటువంటి వత్తిడికి లోను కాకుండా ప్రశాంత మయిన ఆలోచనతో పరీక్షలలో మంచి ప్రతిభను కనబరచాలని కోరారు. ఈ సందర్భంగా పరీక్షలకి సిద్దమవుతున్న విద్యార్థులకు బ్రిలియంట్ స్కూల్ హెడ్మిస్ట్రెస్ మరియు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేస్తూ, విద్యార్థులకు ఆశీస్సులు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ హెడ్మిస్ట్రెస్ స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీన పరుస్తున్న బీజేపీ

**బోనకల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎంపీ, యువనేత రాహుల్‌గాంధీపై లోక్‌సభ సెక్రటేరియేట్ మార్చి 23వ తేదీ వేసిన అనర్హత వేటు, లోక్‌సభ సెక్రటేరియేట్ రాహుల్‌గాందీని లోక్‌సభ నుండి డిస్‌క్వాలిఫై చేయడం, ఆయన నివాసం ఉంటున్న నివాసాన్ని ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ ప్రజా స్వామ్యానికి విరుద్ధంగా ఉందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. దేశంలో దొంగల పేర్లు మొత్తం మోడీనే ఉందని రాహుల్‌గాంధీ గతంలో చేసిన వ్యాఖ్యాలు తెలిసిందే. దేశ సంపదను కొల్లగొట్టిన వారిలో అధికంగా ఉన్నవారు మోడీలే ఉన్నారని వారు ఇప్పటికే విదేశాల్లో ఉన్నారంటూ రాహుల్‌గాంధీ ప్రస్తావించారు. స్దానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా హుస్సేన్ మాట్లాడుతూ.... ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది. గాంధీ కుటుంబం అఇన దేశం కోసం వారి ప్రాణాలను సైతం లెక్కచేకుండా బ్రిటిషన వారికి ఎదురొడ్డి నిలిచి పోరాడిన కుటుంబం గాంధీ కుటుంబం అని అన్నారు. అలాంటి కుటుంబం నుంచి పుట్టిన రాహుల్‌గాంధీ చిన్నతనం నుంచి వారి అడుగుజాడల్లో నడుస్తూ దేశంలో పలు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ ఇటీవల దేశవ్యాప్తంగా సుమారు 4వేల కిలోమీటర్లు పైగా భారత్ జోడోయాత్రతో ప్రతి



ఒక్క పేదవాడి కష్టాన్ని తెలుసుకొని వారికి అండగా నిలుస్తూ వచ్చారని తెలిపారు. అలాంటి వ్యక్తి ప్రధాని మోదీని ఇంటి పేరుతో దూషించారంటూ సూరత్ కోర్డు, రాహుల్‌గాంధీకి రెండేళ్ళ జైలు శిక్ష విధించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. రాహుల్‌పై నేరపూరిత పరువునష్టం కేసు వేసిన ప్రధాని మోడీ బీజేపీలో ఉన్న 277మంది ఎంపీలు పలు కేసుల్లో ఉన్న వారిని ఎందుకు పార్లమెంట్‌లో కొనసాగిస్తున్నారో దేశ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రజా ప్రాతినిధ్యం చట్టం సెక్షన్ 8ప్రకారం వారందరినీ దోషులుగా పార్లమెంట్ నుంచి డిస్ క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో స్త్రీలపై అఘాయిత్యాలు, దాడులు జరుగుతున్న మోడీ కనీసం ఉలుకు పలుకు లేకుండా ఉత్సవ విగ్రహంలా మారిపోయారని దుయ్యబట్టారు. రాహుల్‌గాంధీపై ప్రధానిమోడీ పాల్పడిన దుశ్చర్యను మండలంలోని నాయకులు ప్రతి గడపగడప తీసుకువెళ్ళి బీజేపీ దిగజారుడు రాజకీయాలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. లోక్‌సభ సెక్రటేరియేట్ ఇచ్చిన నోటిఫికేషన్‌పై మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జడ్పీటీసీ మోదుగు సుదీర్‌బాబుతో పాటు పలువురు నాయకులు ఆగ్రమం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా దుర్గారావు, జడ్పీటీసీ మోదుగు సుధీర్‌బాబులు మాట్లాడుతూ... ఇదో తప్పుడు నిర్ణయమని అన్నారు. ఒక ఎంపీని అనర్హుడిగా ప్రకటించే అధికారం లోక్‌సభ సెక్రటేరియేటర్‌కు లేదన్నారు. రాష్ట్రపతి దీనిపై నిర్ణయం తీసుకోవాలని, అది కూడా ఎన్నికల సంఘంతో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఇది ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందని ఆరోపించారు. కోర్టు తీర్పు ఇచ్చి 24గంటలలోపే ఈ నిర్ణయాన్ని ప్రకటించడం దారుణమన్నారు. రాహుల్‌గాందీని రాజకీయంగా ఎదుర్కొలేక పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జడ్పీటీసీ మోదుగు సుధీర్‌బాబు, వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రం శెట్టి సుబ్బారావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు మల్లికార్జున్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒకే బద్రినాయక్, సేవాదళ్ మండల అద్యక్షుడు చింతేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## మౌలాలికి నిత్యావసర సరుకులు అందజేత



**బోనకల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
మండలంలో గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశ్శాల విద్యా కమిటీ చైర్మన్ ఎస్‌కె మౌలాలి అలియాస్ (వెంకయ్య)కు అతను వెన్నుపూస దెబ్బతినడం వల్ల రెండు కాళ్ళు పనిచేయకపోవడంతో వారి కుటుంబం ఆర్దికంగా చాలా ఇబ్బందులకు గురౌతున్న సమయంలో శనివారం పాఠశాల ప్రరధానోపాధ్యాయులు జి కోటయ్య, ఉపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు, బీవీ ఇబ్రహిం, మోహన్‌రావు, పుల్లారావుతో కలిసి అనారోగ్యంతో బాధపడుతున్న మౌలాలిని పరామిర్శించారు. అనంతరం ఎస్‌ఎంసీ చైర్మన్‌కు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు జి కోటయ్య మాట్లాడుతూ.... తమ పాఠశాల అభివృద్ది కార్యక్రమంలో చాలా ఉత్సాహవంతంగా చురుగ్గా పాల్గొనేవారిని మౌలాలి త్వరగా కోలుకోవాలని సహాజీవన విధానంలోకి రావాలని వారి కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ కారంగుల లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లల మర్రి శివ, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం పొలాల సర్వేను పరిశీలన

**బోనకల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
మండలం ఆళ్ళపాడు గ్రామంలో పంట నష్టపరిహార పోలాల సర్వేను స్పెషల్ ఆఫీసర్ తారాదేవి పరిశీలిం చారు. పోలాల వెంట పడిపోయిన పంట పొలాలను ఏఈవోలు చేస్తున్న సర్వేను పరిశీలించి పంట నష్టాన్ని సరిగా అంచనా వేసి గుర్తించి నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు,ఎఈవో సాధన, పాల్గొన్నారు.

## 10 తరగతి పబ్లిక్ పరీలకు ఏర్పాట్లు పూర్తి

**బోనకల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
ఈ నెల 3వ తేదీ నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో ఇందిరాజ్యోతి తెలిపారు. బోనకల్‌లో 3పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని. తెలుగు మీడియం 167మంది, ఇంగ్లీష్ మీడియం 249మంది మొత్తం 460మయంది పరీక్షా కేంద్రంలో విద్యుత్, ప్రాథమిక చికిత్స, టాయిలెట్స్, ఫర్నిచర్ పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. బోనకల్ పరీక్షా కేంద్రంలో 150మంది విద్యార్థులు, సీఎస్ బి రత్నకుమారి, డీవో సీహెచ్ వెంకటేశ్వర్లు, రావిన ాతల పరీక్షా కేంద్రంలో 160మంది విద్యార్థులు సిఎస్‌బి చలపతిరావు, డీవో ఎం శ్రీనివాసరావు, జానకిపురం పరీక్ష కేంద్రంలో 150మంది విద్యార్థులు జీఎస్‌టీ హరిప్రసాద్, డీవో జె లింగ, ఈ సంవత్సరం మండలంలో ప్రైవేట్ ప్రభుత్వ పాఠరశాల విద్యార్థులు మొత్తం 416మంది పరీక్షకు హాజరుకానున్నారు.

## బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మెళనాలు

**ముదిగొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
ఆత్మీయ సమ్మెళన కార్యక్రామాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ నెల 4న వల్లబి నుంచి చిరుమర్రి గ్రామాల వరకు ఆత్మీయ సమ్మెళన కార్యక్రమాన్మిన ఏర్పాటు చేశామన్నారు.. ఈకార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌తో పాటు పలువురు జిల్లా ముఖ్య మానయులు పాల్గొన్నట్లు లక్ష్మారెడ్డి తెలిపారు.

## ఎస్సై నరేష్‌ను కలిసిన కాంగ్రెస్ యూత్

**ముదిగొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
మండలంలోని బాణాపురం గ్రామానిఇక చెందిన ఎస్సీ కాలనీ కాంగ్రెస్ యూత్ కమిటీ సభ్యులు శనివారం ముదిగొండ ఎస్సై నరేష్ నూతనంగా బాద్యతలు చేపట్టిన సందర్బంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ అధ్యక్షులు వై కృష్ణమహేంద్ర, ప్రధాన కార్యదర్శి తోళ్ళ హుస్సేన్, ఇన్‌చార్జీ రాఘవ, ఉపేందర్, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**ఎర్రుపాలెం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 3పరీక్ష కేంద్రాల్లో తెలుగు మీడియం నుంచి 175ఇంగ్లీషన మీడియం నుంచి 340 మంది విద్యార్థులు మొత్తం 515మంది పరీక్షలు హాజరౌతున్నారని తెలిపారు. ఈ సంవత్సరం మండలంలో ప్రైవేట్ ప్రభుత్వ పాఠశ్శాలల విద్యార్థులు తెలుగు మీడియం నుంచి 175ఇంగ్లీష్ మీడియం నుంచి 340గా 515మంది హాజరుకానున్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని శుక్రవారం సాయంత్రం గాలి దుమారంతో కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో తహాశీల్దార్ తిరుమలచారికి శనివారం వినతిపత్రం అందించారు. సుమారు 100ఎకరాలలో మొక్కజొన్న మామిడి తోటలు , మిర్చి కబ్జాలు కూడా ఈ గాలి దుమారానిక దెబ్బతిన్నాయని అన్నారు. తహాశీల్దార్ వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించవల్సిందిగా కోరారు. పంట నష్టపోయిన రైతుకు ఒక్కో ఎకరానికి రూ. 25వేలు పంట నష్టపరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శీలం ప్రతాపరెడ్డి, బండారు నర్సింహారావు, అనుమోలు కృష్ణారావు, శీలం శ్రీనివాస్‌రెడ్డి, వెంకటనర్సయ్య, మామునూరు సర్పంచ్ ఎం మోహన్‌రావు, రాజుపాలెం సర్పంచ్ బూసుపల్లి వెంకటరెడ్డి, షేక్ జానీభాష, నాగిరెడ్డి శ్రీను, దేవరకొండ ఏడుకొండలు, పల్లిబోసు, బాబురావు, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న రెవెన్యూ అధికారులు

**ముదిగొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
మండలంలోని గంధసిరి, పెద్ద మండవ మున్నేరు వాగు నుండి రాత్రివేళలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 ఇసుక ట్రాకర్లను శనివారం రెవిన్యూ సిబ్బంది పట్టుకుని మండల రెవిన్యూ కార్యాలయానికి తరలించగా స్దానిక తహాశీల్దార్ శిరీష అక్రమంగా రాత్రివేళలో ఇసుక తరలిస్తున్న 4ఇసుక ట్రాక్టర్లకు జరిమానా విధించారు.

## 10 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**బోనకల్, ఏప్రిల్ 1,, ప్రభాతవార్త :**



ఈ నెల 3 నుంచి జరగబోయే 10వ తరగతి పరీక్షల్లో పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలని ఏఐఎస్‌ఎఫన ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ఒక ప్రకటనలో డిమాండ్ ఏశారు పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పరీక్షా కేంద్రాలు నిరంతరం విద్యుత్ సరఫరాతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చర్యలు తీసుకోవాలని, ప్రథమ చికిస్తాన్ని అందించేందుకు మందులు ఓఆర్‌ఎస్ ఫ్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని పరీక్షా కేంద్రాల వద్ద ఏఎన్‌ఎంను ఆశా వర్కర్‌లను నియమించడంతో పాటు టెంటు త్రాగునీటి వసతులు కల్పించాలని విద్యార్థులు పరీక్షలకు సమయానికి మాజరయ్యేలాగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, ర్యాంకుల కోసం కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్డదారి తొక్కే అవకాశం ఉందని, అటువంటి వాటికి అధికారులు అడ్డుకట్ట వేయాలని, అలా జరిగిన నేపథ్యంలో ఆ విద్యాసంస్థలన గుర్తింపు రద్దు చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## పౌషికాహారంతో రక్తహీనత దూరం

**మరిపెడ, ఏప్రిల్01, ప్రభాతవార్త**
గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు బలమైన పౌష్టికాహారం తీసుకోవడంతో రక్తహీనతకు లోనవకుండా సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటారని డిడబ్ల్యువో ఆర్.వరలక్ష్మి అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో సిడిపివో కె.శిరీష ఆధ్వర్యంలో మానుకోట మహిళ శిశుమాసోత్సవాలు, అంతర్జాతీయ చిరుధాన్యాలు-2023 సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సిందూరకుమారి, డిడబ్ల్యువో ఆర్.వరలక్ష్మిలు చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రసాన, గర్భిణీలకు స్త్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఆహారలోపాన్ని నివారించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, సఖి జిల్లా కోఆర్డినేటర్ శ్రావణి, కౌన్సిలర్ ఎడెల్లి పరుశురాములు, కోఆప్షన్ సభ్యుడు నాగేశ్వర్‌రావు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చంద్రుగొండ, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:



చంద్రుగొండలోని 11కేవీ లైన్ మరమ్మతుల దృష్ట్యా ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ ఎంఎల్ నరసింహారావు తెలిపారు. చంద్రుగొండ, అయ్యన్నపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, విద్యుత్ వినియోగారులకు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

## నిర్వాసితుల సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే

పాల్వంచ, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఎస్ఆర్టీ, వనమా నగర్, మాయాబజార్‌లో నిర్వాసితుల సమస్యలపై ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శనివారం ఏరియా జీఎం జక్కం రమేష్‌తో చర్చించారు. పాత పాల్వంచలోని ఆయన నివాసంలో జీఎంతో పాటు సింగరేణి అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. వెంటనే వారికి న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సివిల్, ఎస్టేట్ మేనేజర్, సెక్యూరిటీ అధికారి రమణారెడ్డిలు పాల్గొన్నారు.

## ఇంటింటికీ టీడీపీ కార్యక్రమానికి విశేష స్పందన

జూలూరుపాడు, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:

తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభించిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి గ్రామాల్లో విశేష ఆదరణ లభిస్తుందని వైరా నియోజకవర్గ టీడీపీ నాయకులు ఆరెం రామయ్య అన్నారు. శనివారం మండలంలోని వెంగన్నపాలెం, వినోభానగర్ గ్రామాల్లో సభ్యత్వ నరమోదును ఆరెం రామయ్య ప్రారంభించారు. ఆరెం రామయ్య మాట్లాడుతూ... తెలుగుదేశం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సభ్యత్వ నమోదు ముమ్మరంగా సాగుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ పార్టీ ముద్రించిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కరపత్రాన్ని పంచుతున్నామన్నారు. సభ్యత్వాన్ని స్వీకరించేందుకు టీడీపీ పార్టీ అభిమానులు, ప్రరజలు ముందుకు వస్తున్నారని, గ్రామాల్లో టీడీపీ పార్టీ పునాధులు చెక్కు చెదర్లేదని వెల్లడించారు. ఈకార్యక్రమంలో రోకటి నరసింహారావు, చలమల గోవిందు, పొదిలి రామారావు, యల్లంకి శ్రీనివాసరావు, చిలుకూరి కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, యల్లంకి కొండల్‌రావు, తిరుమలరావు, వెంకన్న పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి: ఎమ్మెల్యే

చుంచుపల్లి, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:

పెద్దమ్మతల్లి దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని చుంచుపల్లి తండాలో శనివారం జరిగిన పెద్దమ్మతల్లి జాతరలో ఆయన పాలొనగని మొక్కులు చెల్లించుకున్నారు. చుంచుపల్లి తండాలో పెద్దమ్మతల్లి జాతరకు హాజరై తల్లికి మొక్కులు సమర్పించి పూజలు చేసి అమ్మవారి దీవెనలు తీసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ బాదావత్ శాంతి, సర్పంచ్ మాలోత్ ధనలక్ష్మి, ఎంపీటీసీ కూసన వీరభద్రం, ఉప సర్పంచ్ శ్రీహరి, బీఆర్ఎస్ నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, పెయింటర్ రాజేష్, దుంపల ఓంప్రకాష్, కాంట్రాక్టర్ సురేష్,



మాలోత్ రాజా, హేమ్లా, పోకల నగేష్, బజ్జు, హీరాలాల్, గడ్డం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికం

**- మోడీ, అదానీని ప్రశ్నించినందుకే రాహుల్‌పై అనర్హత వేటు**

జూలూరుపాడు, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:

మోడీ, అదానీని పార్లమెంట్‌లో ప్రశ్నించినందుకు రాహుల్‌గాంధీపై వేటు వేయడం అప్రజాస్వామికం అని టీపీసీసీ మెంబర్, వైరా నియోజకవర్గ ఇంచార్జి మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం చట్టాలను తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. శిక్షలకు,



బెదిరింపులకు భయపడేది లేదని, ప్రజల పక్షాన నిలబడి తన గొంతు విప్పుతానని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారన్నారు. పరువు నష్టం కేసులో అత్యధికంగా ఉన్న రెండు సంవత్సరాల శిక్ష రాహుల్‌గాంధీపై వేయడంతో దేశం విస్తుపోతోందని, ప్రశ్నించే వారిపై ఈడీ, సీబీఐలతో దాడులు చేయిస్తూ లొంగదీసుకుంటున్నారని, కాంగ్రెస్ పాలనలో పబ్లిక్ రంగ సంస్థలను ఏర్పాటు చేస్తే మోడీ పాలనలో అన్ని ప్రైవేటీకరణ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడునడ కృష్ణయ్య, లకావత్ లచ్చు నాయక్, పమ్మి అశోక్ కుమార్, మందా బాబు, తాళ్లూరి అచ్చయ్య, చాపలమడుగు నరసింహారావు, బానోత్ బాబు, భూక్యా హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## చుంచుపల్లి తండాలో ఘనంగా గిరిజన సంప్రదాయ జాతర

చుంచుపల్లి, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:

ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే గిరిజన సంప్రదాయ జాతర ముఖ్యంగా గిరిజన తెగలలో ఒక్కటైన నాయక్‌పోడు తెగవారు చేసే ఈ జాతర ప్రత్యేక విశిష్టత వందల సంవత్సరాల చరిత్రల కలదు. 15 రోజులు జరిగే ఈ కొలుపులో ముఖ్య ఘట్టాలు 12వ రోజు అనగా అడవుల నుంచి పవిత్రమైన పుట్ట బంగారం 5 ముద్దలు తీసుకురావడం పెద్దమ్మతల్లికి, పోతురాజుకు గొడుగుతో కల్యాణం ఏర్పాట్లలో భాగంగా గొడుగును పెల్లి కొడుకు చేసి వేడుక రాజు గొడుగులు కంసాలి ఇంటి వద్దకు పంపి మేళతాళాల నడుమ తీసుకురావడం జరుగుతుంది. అనంతరం తీసుకొచ్చే పుట్ట బంగారంతో చేసిన గద్దెలపై పెద్దమ్మతల్లిని, రాజు గొడుగును పోతురాజును లేడీ జింకలను గద్దెలపై ప్రతిష్టించి అనంతరం అడవులకు వెళ్లి సరుగులను తెచ్చే కార్యక్రమానిక ఇగ్రామంలోని ముఖ్యంగా అత్యంత వందల సంఖ్యలో ముందుకు వచ్చే యువకులు వీరగంధం పూసి



అమ్మవారి ఆశీర్వాదంతో అదే రోజు అనగా 12వ రోజు అడవులను పయనమై రెండు రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో సరుగులను అనగా పెద్దమ్మతల్లి సరుగు, యదాల సరుగు, పోతురాజు సరుగు (సంద్ర కొయ్యలను, చెట్లను వేళ్లతో సహా) తీసుకొచ్చిన అనంతరం గ్రామంలోని ఉన్న గ్రామ దేవతలకు బొడ్డురాయికి ప్రత్యేక పూజలు చేస్తారు. 15వ రోజు సరుగులను 5 ఎకరాల విశాల స్థలంలో ఏర్పాటు చేసిన మందిరం చుట్టూ 3 సార్లు ప్రదక్షిణలు చేసి అట్టి సరుగులను, పందిరి ఎక్కించే కార్యక్రమం అత్యంత ముఖ్య ఘట్టం. అనంతరం కొలుపుకు వచ్చిన వేలాది ప్రజలు వారిమొక్కులు తీర్చుకొని రాత్రంగా జాగారం చేసి ఎంతో నిష్టతో ఆదివారం కల్యాణం అనంతరం అగ్నిగుండం ప్రవేశం 15 రోజులు నిష్టగా ఉన్న పూజారులు ఝభక్తులు బోనాలు వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని నిప్పులు తొక్కుతారు. దీంతో జాతర ముగుస్తుంది.

## పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం : ఎంఈవో వెంకట్

జూలూరుపాడు, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:

మండలంలో సోమవారం నుంచి నిర్వహించనున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంఈవో వెంకట్ పేర్కొన్నారు. శనివారం జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఇన్విజిలేటర్లు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... మండలంలో మొత్తం 358 మంది విద్యార్థులు పరీక్షలకు



హాజరవుతున్నారని అన్నారు. పరీక్షల నిర్వహణకు రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రం నుంచి 190 మంది విద్యార్థులు సెయింట్ ఆంటోనీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రం నుంచి 168 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్‌గా సంజీవరావు, ధరావత్ నరసింహారావు, డీవోఎస్‌గా రాంకుమార్, శంకర్ మహదేవ్, కస్టోడియంగా బాబులాల్ వ్యవహరించనున్నట్లు తెలిపారు.

# బీఎంఎస్ కార్పోరేట్ ఏరియా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*

సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ కార్పోరేట్ ఏరియా కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. స్థానిక బీఎంఎస్ కార్యాలయంలో ఆ సంఘం కేంద్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవ్ నాయక్, పవన్‌కుమార్‌ల మార్గదర్శంలో ఎన్నుకున్నారు. బీఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జి లక్ష్మారెడ్డి నాయకత్వంలో బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన జీతభత్యాలు కోసం, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత, మెడికల్ పెసిలిటీ, సెలవులు, బోనస్, పెన్షన్, గ్రాట్యుటీ, ఎనిమిది గంటల పని విధానం కోసం అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇతరత్రా మౌలిక సదుపాయాలు కాంట్రాక్టు కార్మికులకు కూడా వర్తింపజేయాలని బీఎంఎస్ దీర్ఘకాలిక పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యనరకమంలో నాయకులు జీవీ కృష్ణారెడ్డి, ఊట్ల గణేష్, సంగం చందర్, ఇనపనూరి నాగేశ్వరరావు, దొడ్డి నిర్మల, రాజ్యలక్ష్మి, కొమ్ము నాగేశ్వరరావు, ఎం.ప్రభాకర్‌రావులు పాల్గొన్నారు. నూతన కమిటీ కార్పోరేట్ ఉపాధ్యక్షులుగా కొప్పరి క్రాంతి కుమార్, యెడ్ల రాకేష్, గుర్రం సృజన్, జాయింట్ సెక్రటరీలుగా కమలాకర్, పిట్టల శేఖర్, పవన్‌కుమార్, పంగా రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా శివకృష్ణ, అక్రమ, నర్మద, సత్యనారాయణ, మల్లికంటి రామారావు, ఇడ్డి వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మి, చెండి ప్రియ, శేషసాయి, వెంకటరమణ, శివప్రసాద్, నాగవెల్లి రాజేష్, పెద్దల కనకలక్ష్మి, ఎం.అరుణ్, ఎం.అజయ్, శివ, లక్ష్మణ్‌లను ఎన్నుకున్నారు.




## స్వచ్ఛభారత్ ఆటో యూనియన్ పాల్వంచ పట్టణ అధ్యక్షుడిగా ప్రవీణ్

*పాల్వంచ, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణ స్వచ్ఛభారత్ ఆటో యూనియన్ పాల్వంచ పట్టణ అధ్యక్షుడిగా కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్‌ను డ్రైవర్లు, హెల్పర్లు అందరూకలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ... పట్టణంలో స్వచ్ఛభారత్ ఆటో డ్రైవర్లు, హెల్పర్లు తెల్లవారు జామున నుంచే డ్యూటీలో ఎక్కి చాలనీ జీతాలతో జీవనం సాగిస్తున్నారని, ఎవరికి ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్య పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడిగా యమ్మన మల్లికార్జునరావు, బర్ల నాగరాజు, కంచర్ల హుస్సేన్, కంపెల్లి రాము, కాకటి నాగేంద్రబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలను పరామర్శించిన చీమల

*ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*



ఇల్లెందు మండలంలోని రేపల్లెవాడ గ్రామ పంచాయతీలోని కట్టుగూడెం నిజాంపేట పలు గ్రామాలను ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చీమల వెంకటేశ్వర్లు పరామర్శించారు. గత కొంత కింద అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీటీసీగా పోటీ చేసిన వర్సా వీరభద్రం తండ్రి బక్కయ్య అనారోగ్యాని గురై ఆస్పత్రి నుంచి కోలుకొని తన స్వగ్రామానికి చేరుకోవడం జరిగింది. తనకు ఎప్పుడూ అండగా ఉంటానని, ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలున్న తనకు ఫోన్ చేసిన వెంటనే మంచి ఆస్పత్రికి వైద్యం కోసం సిఫార్సు చేస్తానని కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండాలని పరామర్శించారు. కట్టుగూడెం గ్రామానికి చెందిన బర్ల రాంమూర్తి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొన్ని రోజుల క్రితమే అనారోగ్యానికి గురి కోలుకొని ఆస్పత్రి నుంచి ఇటీవల తన ఇంటికి రావడం జరిగిందని, వెంటనే స్పందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బృందంతో కలిసి తనను ఆర్థికంగా సహాయపడతానని అధైర్యపడొద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, వల్లాల రాజయ్య, పూనెం శ్రీరాములు, బొర్రా సుజాత, పూర్ణ, ప్రసాద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామవరంలో ఆర్‌వో ప్లాంట్‌ను ప్రారంభించిన ఏరియా జీఎం

*కొత్తగూడెం, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా జీకేవోసీ ఈసీ కండీషన్‌లో కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని రామవరంలో ఆర్‌వో ప్లాంట్‌ను శనివారం ఏరియా జీఎం జక్కం రమేష్ రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. రామవరం ప్రాంత పరిసర ప్రజల లబ్ధి కోసం ఈ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగిందని, రూ.10 లక్షల వ్యయంతో నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఎస్‌వోటు జీఎం శ్రీరమేషన, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, ఏజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, మేనేజర్ ఎన్విరాన్‌మెంట్ సత్యనారాయణ, ఎస్ఎస్‌వో రమణారెడినడ, ఈఈ సివిల్ రాజారాం, సీనియర్ పీవో సుధాకర్, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, రామవరం గ్రామస్తులు పాల్గొన్నారు.



## బైక్‌ను ఢీ కొట్టిన కారు

**- నలుగురికి తీవ్ర గాయాలు**

**- దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

*చుంచుపల్లి, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*



రుద్రంపూర్ పాలిటెక్నిక్ కాలేజీ వద్ద జాతీయ ప్రధాన రహదారిపై బైకును కారు ఢీకొన్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... త్రీ ఇంక్లైన్ నుంచి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీకి ముగ్గురు విద్యార్థులు ఏపీ 20 ఏఎన్ 7712 నంబర్ గల టూ వీలర్ బైక్‌పై గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీకి వెళ్తున్న క్రమంలో కాలేజీ వద్దకు రాగానే కాలేజీలోనికి వెళ్లేందుకు రోడ్డు క్రాస్ చేస్తుండగా రుద్రంపూర్ నుంచి కొత్తగూడెం వైపునకు వస్తున్న టీఎస్ 04 ఈజెడ్ 6261 నంబర్ గల కారు బైక్‌ను ఢీ కొనగా బైక్‌పై ఉన్న విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా కారులో ఉన్న వ్యక్తికి కూడా



గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటన విషయమై స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని వైద్య నిమిత్తమై స్థానికుల సాయంతో ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. ఇద్దరు విద్యార్థులకు కాళ్లు విరిగినట్లు, బండి నడుపుతున్న విద్యార్థికి కాలు, చేయికి, తలకు తీవ్ర గాయాలైనట్లు, కారులో ఉన్న ఆమెకి కారు అద్దం పగిలి తలకు బలమైన గాయమైనట్లు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## నేషనల్ పంచాయతీ అవార్డును అందుకున్న సర్పంచ్‌ను అభినందించిన ఎంపీపీ

*చుంచుపల్లి, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*



హైదరబాద్‌లోని పీజేటీఎస్ఏయూ ఆడిటోరియం రాజేందర్‌నగర్‌లో నేషనల్ పంచాయతీ అవార్డ్స్ 2021-22 సంవత్సరానికి సంబంధించి హెల్దీ పంచాయతీ విభాగంలో రాష్ట్రస్థాయిలో గౌతంపూర్ పంచాయతీ ద్వితీయ బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా సర్టిఫికెట్, షీల్డ్‌ను సర్పంచ్, కార్యదర్శులు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బదావత్ శాంతి వారిని అభినందించారు. ఇక ముందు కూడా ఎన్నో రకాల అవార్డులు సాధించాలని, పంచాయతీ అభివృద్ధి కోసం మంచిమంచి పనులు చేస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొడియం సుజాత, సెక్రటరీ జక్కంపుడి షర్మిల, ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

## జీకేవోసీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

*కొత్తగూడెం, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:*

సింగరేని కొత్తగేడెం ఏరియా జీఎం జక్కం రమేష్ ఆదేశాల మేరకు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల్లో భాగంగా శనివారం నుంచి జీకేవోసీ ఉద్యోగులకు చల్లటి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీని ఏరియా ఎస్‌వోటు జీఎం, పీవో శ్రీరమేష్ చేతుల మీదుగా అందించారు. ఈ మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ 75 రోజుల పాటు అనగా జూన్ 14వ తేదీ వరకు జనరల్ షిఫ్టు, ఫస్ట్ షిఫ్టు, సెకండ్ షిఫ్టుల వారికి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. వేసవి కాలంలో జాగ్రత్తల్లో భాగంగా అందరికీ తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, మట్టి పాత్రలను ఏర్పాటు చేశామని, తట్టీస్‌లను హెచ్ఈఎంఎస్‌లపై వేర్పుశామని, అదే విధంగా ఇంటర్నల్ షెల్టర్లలో తగు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఈ కరీముల్లా, గని మేనేజర్ మురళి, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాసరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రవణ్‌కుమార్, పిట్ సెక్రటరీ నాగరాజు పాల్గొన్నారు.



# సర్పంచ్‌ని అభినందించిన కలెక్టర్ అనుదీప్



**మంచుపల్లి, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:** నేషనల్ పంచాయతీ అవార్డ్స్‌లో భాగంగా హెల్తీ పంచాయతీ విభాగంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం పొంది బహుమతిని అందుకున్న గౌతంపూర్ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శులను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ప్రత్యేకంగా అభినందించారు. హైదరబాద్‌లోని పీజేటీఎస్ఏయూ ఆడిటోరియం రాజేందర్‌నగర్‌లో నేషనల్ పంచాయతీ అవార్డ్స్ 2021-22 సంవత్సరానికి సంబంధించి హెల్దీ పంచాయతీ విభాగంలో రాష్ట్రస్థాయిలో గౌతంపూర్ పంచాయతీ ద్వితీయ బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా సర్టిఫికెట్, షీల్డ్‌ను సర్పంచ్, కార్యదర్శులు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో వారు మర్యాద పూర్వకంగా కలిశారు. దీంతో ఆయన వారిని అభినందించారు. ఇక ముందు కూడా ఎన్నో రకాల అవార్డులు సాధించాలని, పంచాయతీ అభివృద్ధి కోసం మంచిమంచి పనులు చేస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొడియం సుజాత, సెక్రటరీ జక్కంపుడి షర్మిల, ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థులను అభినందించిన కలెక్టర్



**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:** ఇటీవల గోవాలో జరిగిన 3వ ఏసియన్ ఇంటర్నే షనల్ టోర్నమెంట్ ఫునకోసి షూటోకాన్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొని ప్రతిభ కనపర్చిన కేజీబీవీ విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. పాల్వంచ, బూర్గంపాడు కేజీబీవీ, ఆర్‌జేసీ అంకంపాలెం కాలేజీ విద్యార్థినులు మాస్టర్ మరియమ్మ వద్ద కరాటే శిక్షన పొందుతున్నారు. వీరంతా ఈ టోర్నమెంట్‌లో పాల్గొని సత్తాచాటి బంగారు పతకాన్ని తీసుకొచ్చారు. వర్షిత, నందిని, వైష్ణవి, మనస్విత, బి.వర్షిణి, మహేందర్, సౌమ్యశ్రీ, లహరి, ప్రణిత, చైత్ర, సరళసింధి, శిరీష వీరిని కలెక్టర్ తన ఛాంబర్‌లో ప్రత్యేకంగా అభినందించారు.

# రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటా

## - రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణానికి రూ.1,11,116 విరాళం : కేవీ రంగా కిరణ్



**మంచుపల్లి, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని బీజేపీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్, ఓబీసీ రంగా కిరణ్ అన్నారు. మండలంలోని విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయతీలో గల రాంనగర్‌లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నిర్మాణంలో ఉన్న భవనం వద్దకు సంఘం సభ్యులు రంగా కిరణ్‌ని సాదరంగా శనివారం ఆహ్వానించారు. అక్కడికి విచ్చేసిన రంగాకిరణ్ సంఘ సభ్యులతో కలిసి నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ పనులను పరిశీలించారు. అనంతరం బిల్డింగ్ నిర్మాణానికి ఆయన మండల ప్రెసిడెంట్ అయినటువంటి అంకం పాపయ్యకు వారి బృందానికి రూ.1,11,116 చెక్కును విరాళంగా అందించారు. మండల అధ్యక్షుడు ఆంకం పాపయ్య ఈ సందర్భంగా రంగా కిరణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని అన్నారు. గతంలో సంఘం ఆధ్వర్యంలో ఆజాద్‌కి అమృత్ మహోత్సవంలో తాను పాల్గొన్నానని, ఆ రోజు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నానని, ఈరోజు ఈ బిల్డింగ్ నిర్మాణంలో తనవంతు సహాయంగా విరాళం అందజేయడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో కూడా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అంకం పాపయ్య, శేషగిరిరావు, భానుమతి, కేశవరావు, శివరాంలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీకి కుర్చీలు...విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు వితరణ

**ములకలపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పూసుగూడెం పకీర్ తండా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు సౌకర్యార్థం 30 కుర్చీలు, పొగళ్లపల్లి ఉన్నత పాఠశాలలో పదవతరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమైన విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు వేచస్ ఫౌండేషన్ నిర్వాహకులు విజయ్‌శంకర్ శనివారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రెండవ కుమారుడు వేచన్ అకాలమరణం అనంతరం తన జ్ఞాపకార్థం ఫౌండేషన్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఉపాధ్యాయునిగా వృత్తి చేస్తూనే సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. విజయ్‌కుమార్ సేవలను పలువురు అభినందించారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**పినపాక, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఉప్పాక గ్రామానికి చెందిన ఇరువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎంపీపీ గుమ్మడి గాంధీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఉప్పాక గ్రామానికి చెందిన నాగజ్యోతి అనే మహిళకు రూ.28వేల చెక్కు, అదేవిధంగా మమత అనే మహిళకు రూ.9వేల చెక్కులను అందజేశారు. పలు అనారోగ్య కారణాలతో మెరుగైన చికిత్స నిమిత్తం కార్పొరేట్ హస్పిటల్లో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బాధితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు తీసుకువచ్చి పారదర్శకంగా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూనెం సుజాత, ఉప సర్పంచ్ రామారావు, సొసైటీ డైరెక్టర్ కొండేరు రాము, సీతంపేట గ్రామ ఉప సర్పంచ్ కొండెరు నాగభూషణం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లికార్జున్‌బాబు, సిలివేరు నారాయణ, శ్రీహరి, నాగేశ్వరరావు, సోషల్ మీడియా ఇంచార్జ్ శ్యామల సతీష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

## -కలిసికట్టుగా వేజ్‌బోర్డు సాధించుకోవాలి

## -ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభించడం వల్ల కార్మికులు చాలా నష్టపోవాల్సి వస్తుందని, కార్మికులు అందరూ ఐక్యంగా ఉండి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీ నందు నిర్వహించిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సంవత్సరాలు గడుస్తున్న వేజ్‌బోర్డు డిసైడ్ కావడంలేదని ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి వేజ్‌బోర్డు సాధించుకోవాలన్నారు. మణుగూరు ఏరియాలో అందరూ కలిసికట్టుగా పని చేసి ఉత్పత్తి, ట్రాన్స్‌పోర్టు నిర్దేశిత లక్ష్యాలు అధిగమించి ఏరియా పేరు నిలబెట్టారన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఇప్పటికైనా కార్మికులకు రావాల్సిన ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. కాలనీలో అంతర్గత రోడ్లు, గనులకు వెళ్లే రహదారులు అద్వానంగా ఉన్నాయని వెంటనే నిర్మాణాలు చేపట్టాలన్నారు. వెలగపల్లి జాన్, సత్యనారాయణ, రాజలింగు, నర్సింహులు, సతీష్, శ్యామ్‌వర్మ, భిక్షపతి పాల్గొన్నారు.

# పల్లెల్లో వ్యవసాయ అధికారుల పరుగులు

## మండల వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పంటల పరిశీలనకు ఏఈవోలు

--------------------------------

## వార్త కథనానికి స్పందన

**చింతకాని ప్రభాతవార్త :** 'అన్నదాతల్లో గందరగోళం కొలిక్కిరాని లెక్కలు' అను శీర్షికన శనివారం వార్త పత్రికలో ప్రచురితమైన కథనానికి వ్యవసాయ అధికారులు స్పందించారు. మండల వ్యవసాయ అధికారులు ఏఈవోలను రంగంలోకి దింపి గ్రామాలలో సర్వే నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మండల పరిధిలో నేరడ గ్రామంలో ఏఈవో నజ్మ శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. నష్టపోయిన ప్రతి రైతు భూమి దగ్గరకు వెళ్ళి పంట వివరాలను అడిగి తెలుసుకుని నష్టాన్ని అంచనా వేసి తన రికార్డుల్లో పొందుపరు చుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులెవరూ ఆందోళన చెందొద్దని అన్నారు. గ్రామంలో ప్రతి పంటను పరిశీలిస్తామని, బాధిత రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ఖచ్చితంగా బాధిత రైతు ఖాతాలో జమ అవుతుందని ఎవరూ అధైర్య పడొద్దని సూచించారు. శనివారం ఒక్కరోజే దాదాపు 40 ఎకరాల నష్టాన్ని నమోదు చేశామని తెలిపారు. గ్రామంలో అకాల వర్షంతో దెబ్బతిన్న ప్రతి పంటనూ పరిశీలించి పరిహారం అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు శంకర్‌రావు, నున్నా గోవింద్‌రావు, కనకపూడి రాములు, మేరుగు రవి, బత్తుల కృష్ణ, నామవరపు వినోద్, తదితరులు పాల్గొన్నారు.







# మూడేళ్ల చిన్నారికి అరుదైన చికిత్స

- డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్..

బ్రహ్మకుమార్ లకు ప్రశంసలు

- సంపూర్ణ ఆరోగ్యంగా కోలుకున్న చిన్నారి



ఖమ్మం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

మూడేళ్ల బాలుడిని కారు ఢీకొని ఛాతిపై నుండి కారు వెళ్లడంతో తీవ్రంగా గాయపడి ప్లీహం, క్లోమం, మెదడు, ఊపిరితిత్తులు తదితర మల్టీ ఆర్గాన్స్ దెబ్బతిన్న చిన్నారిని కాపాడిన ఖమ్మంలోని కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్‌లను పలువురు అభినందించారు. వివిధ ఆర్గాన్స్ దెబ్బతినడంతో ఆపరేషన్ చేసే అవకాశం లేని పరిస్థితుల్లో కేవలం మందులతోనే బాలుని కోలుకునేలా చేసి తల్లిదండ్రులతో క్షేమంగా ఇంటికి చేర్చడంతో ఆ తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది. సత్తుపల్లిలోని గాంధీనగర్‌లో మార్చి 24న ఆరుబయట ఆడుకుంటున్న మూడేళ్ల చిన్నారి మనోజ్ఞను కారు ఢీకొని ఛాతీపై నుండి కారు వెళ్లడంతో బలమైన గాయాలయ్యాయి. తీవ్రంగా రక్తపు వాంతులు, ఇంటర్నల్ బ్లీడింగ్ కావడంతో బాలుడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బాలుడి తల్లిదండ్రులు దీప్తి, అప్పారావులు వెంటనే స్థానికంగా గల సత్తుపల్లిలోని చిల్డ్రన్స్ హాస్పిటల్‌కి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో బాలుని తీసుకొని ఖమ్మంలోని కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. అక్కడ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ బాలుని పరిశీలించి పొట్ట ఉబ్బిపోయి, లోపల బ్లీడింగ్ అవుతున్న పరిస్థితిని బట్టి చిన్నారికి సిటీ స్కాన్, అల్ట్రా స్కాన్ చేయించారు. అయినా ఇంటర్నల్ బ్లీడింగ్ తగ్గకపోవడంతో సిటీ ఆబ్డామిక్ స్కాన్ చేయడంతో బాలుని క్లోమం, ప్లీహం, ఊపిరితిత్తులు తదితర భాగాలకు దెబ్బలు తగిలినట్లు స్కాన్ ద్వారా నిర్ధారించారు. సర్జరీ చేస్తే చిన్నారి ప్రాణాలకు ముప్పని, సాధ్యమైనంత వరకు మందులతోనే వైద్యం అందించాల్సి ఉందని సలహా ఇచ్చారు. ఆ ప్రమాదంలోనే చిన్నారి తలకు బలమైన గాయం కూడా కావడంతో మెదడు భాగానికి కూడా దెబ్బ తగిలి సీఎస్ఎఫ్ రైనోరియా వల్ల ముక్కు నుండి నీరు కారుతుండడంతో న్యూరో సర్జన్లతో మాట్లాడి డాక్టర్ ప్రదీప్ కుమార్, బ్రహ్మ కుమార్‌లు బాలుని తల్లిదండ్రుల అనుమతితో ట్రీట్‌మెంట్ ప్రారంభించారు. దీంతో వేగంగా కోలుకున్న చిన్నారిని శనివారం డిశ్చార్జ్ కావడంతో బాలుని తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది. అరుదైన వైద్యం అందించి బాలుని ప్రాణాలను కాపాడిన కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్ కుమార్‌ను సతుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో పాటు పలువురు ప్రముఖులు, వైద్య నిపుణులు అభినందించారు.

# చేనేత హస్తకళలను ప్రోత్సహించండి

- నగర మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

చేనేత హస్త కళలను ప్రోత్సహించి, కళాకారులకు చేయూతను ఇవ్వాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. శనివారం స్థానిక దోరేపల్లి ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన శ్రీ కళాభారతి చేనేత హస్తకళా మేళ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిల భారత హస్తకళ, చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేనేత హస్త కళాకారుల సంక్షేమం కోసం నిరుద్యోగ, దివ్యాంగుల శ్రేయస్సు కోసం, వారి జీవనోపాధికై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేనేత హస్త కళలను ఆదరించి, కార్మికులను ప్రోత్సహించి వారికి అండగా నిలిచిందన్నారు. నిర్వాహకులు ప్రసాద్ రావు మాట్లాడుతూ.. ఏప్రిల్ 1 నుండి 18 వరకు ఈ ప్రదర్శన, అమ్మకాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, స్థానిక కార్పొరేటర్ శీలంశెట్టి రమ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రోను సందర్శించిన ఏస్‌బీఐటీ విద్యార్థులు



ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు టాస్క్ ఆధ్వర్యంలో 50 మంది ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ ఈసీఈ చివరి సంవత్సరం విద్యార్థులు హైదరాబాద్‌లోని జీడిమెట్లలో గల ఇస్రోను సందర్శించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ క్షేత్రస్థాయి సందర్శనంలో సైంటిస్ట్ డాక్టర్ ఆర్. శ్రీనివాసరావు విద్యార్థులకు రాకెట్ల పనితీరుతో పాటు అంతరిక్షంలో ఉపగ్రహాలు, వాటి ఆవిర్భావం, పనితీరుతో పాటు పలు సాంకేతికపరమైన అంశాలపై అవగాహన పెంపొందించారని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రీ మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థుల నైపుణ్యం ఎంతగానో పెంపొందుతుందని, భవిష్యత్‌లో మరెన్నో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్లు ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ సుభాష్ చందర్, జె. రవీందర్ బాబు, టీపీఓలు ఎన్. సవిత, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపులో మందుల కొనుగోలుపై రాయితీ కల్పించాలి

- డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ ఏడీకి

ఖమ్మం ప్రెస్‌క్లబ్ వినతి



ఖమ్మం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

మెడికల్ షాపులలో మందుల కొనుగోలుపై 20 శాతం మేర రాయితీ కల్పించాలని ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు ఆధ్వర్యంలో జర్నలిస్టుల ప్రజా ప్రతినిధుల బృందం ఉమ్మడి ఖమ్మంజిల్లా డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. శనివారం నూతన కలెక్టరేట్‌లో ఏడి జి. ప్రసాద్‌ను జర్నలిస్ట్‌లు బృందం కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం విధి నిర్వహణలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ఇటు ప్రభుత్వానికి, అటు ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టులు వార్త సేకరణలో భాగంగా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. జనరల్ మెడికల్ షాపులు, ప్రైవేట్ ఆస్పత్రిలో ఉన్న మెడికల్ షాపులలో 20 శాతం రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. ప్రసాద్ స్పందిస్తూ.. వార్త సేకరణలో భాగంగా జర్నలిస్టులు నిరంతరం పనిచేస్తూనే ఉంటారని, వారి ఆరోగ్య పరిస్థితులను పరిగణలోకి తీసుకొని అన్ని మెడికల్ షాపులలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు రాయితీ కల్పించేందుకు తప్పకుండా కృషి చేస్తానని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజె (టి.జె.ఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు టి.ఎస్. చక్రవర్తి, ప్రెస్‌క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శులు జీవన్‌రెడ్డి, పానకాలరావు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, ప్రజాజ్యోతి శ్రీనివాస్, వేల్పుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల సామాగ్రి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి

- కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:



ఎన్నికల సామాగ్రి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ వెనుక భాగాన ఏర్పాటు చేసిన ఈవీఎం గోడౌన్ ను వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈసీఐఎల్ నుండి 2,197 వివి ప్యాట్స్ జిల్లాకు చేరినట్లు, వాటిని భద్రపరచడానికి గోడౌన్ తెరిచినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి అబ్దుల్ రంజాన్, బీజేపీ పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సీపీఎం ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్సీ పార్టీ ప్రతినిధి షేక్. తాజుద్దీన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మర్రి శ్రీనివాస్, టీడీపీ పార్టీ ప్రతినిధి ఎన్. రాంబాబు తదితరులు ఉన్నారు.

# 23వ డివిజన్‌లో పోషణ్ పక్వాడ

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:



నగరంలోని 23వ డివిజన్ పరిధిలో గల అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం పోషణ్ పక్వాడాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల బరువును తీయడంతో పాటు వారి యొక్క పోషణస్థితి ఏ విధంగా ఉందో తల్లులకు వివరించడం జరిగింది. అదేవిధంగా మిల్లెట్స్ గురించి తల్లులకు అవగాహన కల్పించి 3 నుండి 7 సంవత్సరాల పిల్లలకు బాలామృతం, గుడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్. మక్బూల్, సూపర్ వైజర్ ఆర్. పుష్పలత, అంగన్‌వాడీ టీచర్స్ విజయలక్ష్మి, కాశీమూన్, ఉమాదేవి, ఐకేపీ సభ్యులు పాల్గొన్నారు.

# పార్క్ త్వరగా పూర్తయ్యేలా చూడాలి

- మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

నగరంలోని ప్రకాష్ నగర్‌లో గొల్లపాడు ఛానెల్‌పై నిర్మిస్తున్న పార్క్ త్వరగా పూర్తయ్యేలా చూడాలని మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ విజిట్‌లో భాగంగా



కమీషనర్ శనివారం పార్క్‌ను సందర్శించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ పరిశీలనలో ఒక షాపు దగ్గర డ్రేనేజీలో చెత్తవేయడంపై కమీషనర్ అగ్రహానికి గురయ్యారు. మరోసారి ఇలా చేస్తే షాప్ సీజ్ చేసి ఫైన్ వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్సీ రంజిత్, ఏఈ సతీష్, డిఈ ధరణి, రంగారావు, ఏఈ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:*




ఈ నెల 2,3 తేదీల్లో కొత్తగూడెంలో జరగనున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ద్వితీయ మహాసభలు జయప్రదం చేయాలని మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్షులు మంగీలాల్ అన్నారు. ఆయన శనివారం పీకే ఓసీ-4లో జరిగిన కాంట్రాక్టు కార్మికుల గ్రూప్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. మహాసభ విజయవంతానికి ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంటుల్లో కరపత్రాలు, పోస్టర్లు, గ్రూప్ మీటింగ్‌ల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కృష్ణ, వెంకటేశ్వర్లు, రాజు, రామారావు, మల్లిఖార్జున్, శంకర్, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.


## స్వయంభూ అభినవ శ్రీ వెంకటేశ్వరస్వామి మాసకళ్యాణోత్సవాలు

*అశ్వాపురం,ఏప్రిల్01,ప్రభాతవార్త.*

మండల పరిధిలోని నెల్లిపాకబంజరలో వెలసిన స్వయంభూ అభినవ శ్రీ వెంకటేశ్వరస్వామి మాస కళ్యాణోత్స వాలు ఈ నెల 4వ తారీఖు మంగళవారం ఉదయం 8-45గంటల నుండి ప్రారంభించను న్నట్లు ఆలయపూజారి పరాంకుశం కృష్ణ మాచారి తెలిపారు. 01మే,సోమవారం వైశాఖ శుద్ధ ఏకాదశి-28మే,ఆదివారం జ్యేష్ఠమాసం శుద్ధ అష్టమి-24జూన్ శనివారం ఆషాడ శుద్ధ షష్ఠి-22జులై,శనివారం అధికశ్రావణ శుద్ధచవితి-18ఆగస్టు,శుక్రవారం నిజ శ్రావణ శుద్ధ విదియ-14సెప్టెంబర్,గురువారం నిజ శ్రావణ అమావాస్య-12 అక్టోబర్,గురువారం బాద్రపదమాసం బహుళ త్రయోదశి-08నవంబర్, బుధవారం ఆశ్వియుజ బహుళ దశమి-5డిసెంబర్ మంగళవారం,కార్తీక బహుళ అష్టమి-02 జనవరి24 మంగళవారం,మార్గశిర బహుళ షష్టి-29జనవరి, సోమవారం పుష్యమాసం బహుళ చవితినాడు శ్రీదేవి-భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి మాస కళ్యాణోత్స వాలు నిర్వహిస్తామని, కళ్యాణానికి పీటలమీద కూర్చునే భక్తులు 351రూపాయలు చెల్లించాలని, పసుపు,కుంకుమ,గంధం,రెండు కొబ్బరికాయలు, కేజీబావు బియ్యం,జీలకర్ర,బెల్లం,రెండు జాకెట్ ముక్కలు,బేసన్, చెంబు తీసుకొని రావాలని తెలిపారు.

## జాతీయ బీసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యాకుడిగా గురజాల గోపి

*మణుగూరు రూరల్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:*



జాతీయ బీసి సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యాకుడిగా మణుగూరుకు చెందిన గురజాల గోపిని నియమిస్తూ శనివారం జాతీయ బీసి సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డిమల్ల వెంకటేశ్వర్‌రావు ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఉపాధ్యాక్షులు గోపి మాట్లాడుతూ..రాబోవు కాలంలో బీసీ సంఘాన్ని బలోపేతం చేసి బీసి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తనపై నమ్మకంతో ఉపాధ్యాక్షులుగా నియమించిన జాతీయ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య,జిల్లా అధ్యక్షులు రెడ్డిమల్ల వెంకటేశ్వర్‌రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసి సంఘం జిల్లా యూత్ ఉపాధ్యాక్షులు బండి శ్రీకాంత్, పసుపులేటి వీరబాబు,అమరబాబు వర్షం వ్యక్తం చేశారు.

# ఏజెన్సీలో అభివృద్ధి పనులపై పర్యవేక్షణ జరగాలి

**-మంచినీళ్ల సమస్య పరిష్కరించాలి**

**-సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:*



పినపాక ఏజెన్సీలో జరుగుతున్న అభివృద్ధిపనులపై పర్యవేక్షణ జరగాలని, జరుగుతున్న నిర్మాణ పనులను క్వాలిటీ అధికారులు పరిశీలించాలని, నిధులు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో సీపీఎం నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే పినపాక నియోజకవర్గానికి పెద్దమొత్తంలో అభివృద్ధి పనులకు నిధులు విడుదలైనట్లు తెలిసిందని, అభివృద్ధి పనుల్లో నాణ్యత లేకుంటే ప్రజా ధనం దుర్వినియోగం అవుతుందని అన్నారు. ఆయా సంబంధిత శాఖల అధికారులు నిర్మాణ పనులు నాణ్యతతో జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, మంచి నీళ్ల సమస్య పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సారపాకలో మంచి నీళ్ల సమస్య అధికంగా ఉందన్నారు. దళిత, ఆదివాసీ గిరిజన గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదన్నారు. ఈ సమావేశంలో నిమ్మల వెంకన్న, గద్దల శ్రీనివాసరావు, కొడిశాల రాములు, పాయం నర్సింహారావు, బత్తుల వెంకటేశ్వర్లు, కొమురం కాంతారావు, సత్రపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ ఫ్యాకెట్లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ-2లో మజ్జిగ ఫ్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని పీకే ఓసీ ప్రాజెక్టు మేనేజర్ మాలోత్ రాముడు శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో మజ్జిగ ఫ్యాకెట్ల పంపిణీ చేస్తున్నట్లు ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మైన్ అధికారులు దండమూడి రాంబాబు, లింగబాబు, శంకర్, రాజశేఖర్, శ్రీనివాస్, సాయినాథ్, మదార్‌సాహెబ్, టీబీజీకేఎస్ నాయకులు సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, సీహెచ్ అశోక్, పి.కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



**మణుగూరు ఓసీలో :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓసీ నందు వేసవి నేపథ్యంలో మజ్జిగ ఫ్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని పీవో శ్రీనివాసచారి ప్రారంభించారు. వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని కార్మికులకు, ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పలు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైన్ అధికారులు రాజేశ్వరరావు, రవీందర్, సదయ్య, నవీన్, కిషన్‌రామ్, అనిల్, అవినాష్, టీబీజీకేఎస్ నాయకులు ఇంతియాజ పాషా, సాగర్, ఏఐటీయూసీ నాయకులు గొప్ప సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్

*అశ్వాపురం,ఏప్రిల్01,ప్రభాతవార్త.*



మండలంలో పదవతరగతి పరీక్షల నిర్వహణకు కేటాయించిన మల్లెలమడుగు, అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రాలను శనివారం తహశీల్దార్ ఎం.ఎ రాజు,ఆర్ఐ నాగమణి పరిశీలించారు.పరీక్షా కేంద్రాలలో ఏర్పాటుచేసిన వసతులను పరిశీలించి పలుసూచనలు చేశారు.కేంద్రాలలో పరీక్షా పేపర్లు తెరిచేచోట మాత్రమే సీసీ కెమెరాలు ఏర్పాటుచేయడంతో కారిడార్‌లో, గ్రౌండ్‌లో ఇంకో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పరిసరాలను పరిశుభ్రంగా వుంచాలని,త్రాగునీరు అందుబాటులో వుంచాలని, పరీక్షా హాల్స్‌లో గాలి,వెలుతురు తగినంతగా వుండాలని తెలిపారు.పరీక్షా కేంద్రాలకు కిలోమీటరు పరిధిలోవున్న జిరాక్స్ సెంటర్లు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు మూసివేయించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

**పరీక్షా కేంద్రాలవద్ద 144సెక్షన్ అమలు :** పదవతరగతి పరీక్షల నేపథ్యంలో మల్లెలమడుగు, అశ్వాపురం పరీక్షా కేంద్రాలవద్ద 144సెక్షన్ అమలు చేయనున్నట్లు తెలిపారు.పరీక్షలు ప్రశాంత వాతావ రణంలో నిర్వహించేందుకు నిర్వాహకులకు సహకరించాలని తెలిపారు.

# అనాధ శవంకు అంత్యక్రియలు జరిపిన పంచాయితీ సిబ్బంది

*మణుగూరు రూరల్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు అంబేద్కర్ సెంటర్,ఐటిడిఏ కాంప్లెక్స్ పరిధిలో మృతి చెందిన మతిస్థిమితం లేని అనాధ వ్యక్తి(50)కి సమితి సింగారం గ్రామ పంచాయితీ సర్పంచ్ బచ్చలభారతి,సెక్రటరీ శ్రీకాంత్, నర్సింహారావు, సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఎక్కడి నుంచి వచ్చాడో తెలియదు కానీ గత నాలుగు సంవత్సరాలుగా అంబేద్కర్ సెంటర్ కూడలి,ఐటిడిఏ కాంప్లెక్స్ ప్రాంతాల్లో తిరుగుతూ దుకాణాల ముందు నిద్రిస్తూ పిచ్చి,పిచ్చి అరుపులు చేస్తూ ఉండేవాడన్నారు. స్థానికులు పెట్టే ఆహారం తింటూ కాలం వెళ్లదీసేవాడు. శనివారం ఉదయం మణుగూరు నూతనంగా నిర్మాణం జరుగుతున్న పోలీస్ స్టేషన్ ప్రాంతం లో అనారోగ్యంతో మృతి చెందాడు. సమా చారం తెలుసుకున్న మణుగూరు పోలీసులు గ్రామ పంచాయితీ సిబ్బందికి తెలియ చేయడంతో వారు అంత్య క్రియలు నిర్వహించారు.

# కార్పొరేట్ సంస్థలకు పెద్ద పీట వేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి



**తిరుమలగిరి 01 ప్రభాతవార్త**

కార్పోరేట్ శక్తులకు పెద్ద పీట వేస్తూ దేశ సంపదను అదాని, అంబానిలకు బిజెపి ప్రభుత్వం కట్టబెడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి సైదులు అన్నారు. శనివారం సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు ప్రచార జాతర తిరుమలగిరి పట్టణానికి చేరుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన ఏ ఒక్క వాగ్ధానాన్ని కూడా నిలబెట్టుకోలేక పోయిందన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలని చెప్పి ప్రైవేటీకరణ పేరుతో లక్షలాది ఉద్యోగాలు ఊడగొడుతున్నారని నల్లధనం వెలికితీత పేరుతో నోట్లను రద్దు చేసిన బిజెపి ప్రభుత్వం అంతకంటే ముందు పెద్ద నోట్లను ముద్రించి అవినీతికి పెద్ద ఎత్తున తెర లేపిందని ఇలాంటి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా మూడు నల్ల చట్టాలు తీసుకవచ్చి అబాసుపాలైందని విమర్శించారు. ప్రభుత్వాన్ని గద్దె దించకపోతే రాబోయే రోజులలో ప్రజలు మరింత ఇక్కట్ల పాలవుతారని ఆయన అన్నారు. ఈ నెల 5న ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శంకర్‌రెడ్డి, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు మిట్లపల్లి లక్ష్మి, సోమయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతో రాహుల్‌గాంధీపై అనర్హత వేటు

**అర్వపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికే మచ్చ తెచ్చే అంశమని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సూరత్ కోర్టు ఇచ్చిన గడువును కాదని కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇంత హడావుడిగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన విమర్శించారు. సూరత్ కోర్టు నెల రోజుల వరకు హైకోర్టుకు వెళ్లవచ్చని అవకాశం ఇవ్వగా, అదాని వ్యవహారంపై ప్రజలను తప్పుతోవ పట్టించేందుకే బీజేపీ ప్రభుత్వం కుటీల రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. దీనిపై రాజకీయంగా న్యాయపరంగా పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్దంగా ఉంటుందని, మా నాయకులు రాహుల్ గాంధీకి వెన్ను దన్నుగా మేమందరం నిలుస్తామని అన్నారు. దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టి కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేసి మాకు న్యాయం జరిగే వరకు పోరాడడానికి వెనకాడమని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు, తుంగతుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు అనిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మోరపాక సత్యం, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు శీగనసీర్‌గౌడ్, పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికే మచ్చ

**నూతనకల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికే మచ్చ తెచ్చే అంశమని మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సూరత్ కోర్టు ఇచ్చిన గడువును కాదని కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇంత హడావుడిగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన విమర్శించారు. సూరత్ కోర్టు నెల రోజుల వరకు హైకోర్టుకు వెళ్లవచ్చని అవకాశం ఇవ్వగా, అదాని వ్యవహారంపై ప్రజలను తప్పుతోవ పట్టించేందుకే బీజేపీ ప్రభుత్వం కుటీల రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. దీనిపై రాజకీయంగా న్యాయపరంగా పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్దంగా ఉంటుందని, మా నాయకులు రాహుల్ గాంధీకి వెన్ను దన్నుగా మేమందరం నిలుస్తామని అన్నారు. దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టి కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేసి మాకు న్యాయం జరిగే వరకు పోరాడడానికి వెనకాడమని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీగల గిరిధర్‌రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, జటంగి గణేష్‌యాదవ్, సామ ఉపేందర్‌రెడ్డి, గ్రామశాఖ అద్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై సారథుల ప్రచారం



**మోతె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రచారం నిర్వహిస్తున్నట్లు కూడలి సర్పంచ్ పోనుగోటి నర్సింహారావు తెలిపారు. శనివారం మండల పరిధిలోని కూడలి గ్రామంలో ఏర్పాటు చేసిన కళాజాత ప్రదర్శన అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందించే విధంగా చేయాలని ఇంకా లబ్దిదారులకు పథకాలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ మేడిపల్లి వేణు, పల్లెల లక్ష్మణ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లె రాము, గడ్డం ఉదయ్, కాటి నాగరాజు, కుందమల్ల నాగలక్ష్మి, గజ్జి మంజుల, పోతరాజు, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు

**సూర్యాపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



ఏప్రిల్ 3 నుండి 13 వరకు నిర్వహించు 10వ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలో పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు అన్నారు. శనివారం ఉదయం వెబెక్స్ ద్వారా పదవ తరగతి పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుకండా విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాట్లు, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అసరమైన డ్యూయల్ డస్క్‌లకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**మోతె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**

మోతె మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి శీలం సైదులు యాదవ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, యూత్ మండల అద్యక్షులు షేక్ జానీ పాషా, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు దేవుల నాయక్, కారింగుల శ్రీనివాస్‌గౌడ్, మండల నాయకులు మిక్కిలినేని సతీష్‌బాబు, మాజీ జెడ్‌పీటీసీ నవిలే పుష్ప, రామకోటయ్య, నవీన్, పొడపంగి వేణు, చాట్ల ప్రభంజనం, గుండెబోయిన ముఖేష్, కోడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం వారోత్సవాలు

**తిరుమలగిరి 01 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం వారోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చిరు ధాన్యాలలో పోషకాలు అధికంగా ఉంటాయని వీటిని తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఆరోగ్యమైన పిల్లలు వయసు తగిన బరువు ఎత్తు ఉన్న పిల్లలకు పోషణ పఖ్వాడ్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కైరునిస. ఏఎన్ఎం మాధవి, అంగనివాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం



**తిరుమలగిరి 01 ప్రభాతవార్త**

రేపటి నుండి 13వ తేది వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని మండల విద్యాధికారి శాంతయ్య తెలిపారు. శనివారం పరీక్ష కేంద్రాలను పరిశీలించి మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలలో 630 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో 160, వశిష్టలో 160, ఫాతిమా స్కూల్లో 160, కృష్ణవేణిలో 150 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. పరీక్ష సమయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఉంటుందని విద్యార్థులు 8.30 వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## బిజెపి మహిళ మోర్చ సమావేశం



**తిరుమలగిరి 01 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో బిజెపి మహిళ మోర్చ తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. తమిళనాడు మహిళ మోర్చ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర మహిళ మోర్చ ఇన్‌చార్జి నంద్య శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలందరు రాజకీయాలలో రాణించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పథకాలన్నింటిని గ్రామాల్లోని మహిళలందరికి వివరించాలని సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల గ్యాస్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను మహిళల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు బుర్ర శకుంతల, జిల్లా మహిళ మోర్చ ఇన్‌చార్జి కరళం పరిణితి, జిల్లా కార్యదర్శులు సంతానలక్ష్మి, శనిగని ప్రమీల, వరలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ, జిల్లా మహిళ మోర్చ కార్యదర్శి జేరిపోతుల శోభరాణి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మారెడ్డి, స్థానిక నాయకురాళ్లు ఈదునూరి జ్యోతి, మంజులరెడ్డి, జ్యోతి, ధనలక్ష్మి, మమత, స్రవంతి, మాధవి, బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడెం రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీమా పథకాలపై అవగాహన

**తిరుమలగిరి 01 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో భవన నిర్మాణ, హమాలీ, డ్రైవర్స్ కార్మికులతో రాష్ట్ర కార్మిక సంక్షేమ భీమా పథకాలపై శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ కెవి నియోజకవర్గ బాధ్యు లు గౌడిచెర్ల సత్యనారాయణ మాట్లాడుతూసంక్షేమ భీమా పథకాలు నియోజకవర్గంలో అర్హులైన కార్మికు లందరికి అందేవిధంగా చూడాలని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. . ఈ నెల 16న గ్రామాలల్లో అన్ని రంగాలకు చెందిన కార్మికులతో సమావేశం ఉంటుందని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంల సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహనరావు, రమేష్, శ్రీను, వెంకట్, సోమయ్య, రామారావు, కార్మిక సోదరులు పాల్గొన్నారు.




# పదికి పకడ్బందీయేనా....?

## మాస్‌కాపీయింగ్ ఆరోపణలు ఎదుర్కొన్న కేంద్రాలు

దమ్మపేట రూరల్ ప్రభాతవార్త :

ఈ నెల మూడవ తేదీనుండి పదవతరగతి పబ్లిక్ పరిక్షలకు విద్యార్ధులు సన్నదం అయ్యారు. సంవత్సారాంతం చదివిన చదువులకు ఫలితాలను అందించే పది రోజుల పరిక్షలు నిజంగానే విద్యార్ధులకు పరిక్షలే మరి. ఐతే వాస్తవంగా ఆలోచన చేస్తే పరిక్షల్లో మదనపడాల్సినంతగా విద్యార్ధులు లేరని, ఏదోవిదంగా పాసవ్వడం ఖాయమని కొందరు విద్యార్ధులు బాహాటంగా తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. మండలంలో ఉన్న పలు పరిక్షాకేంద్రాలలో సాంఘీక సంక్షేమ,ఆశ్రమ గిరిజన బాలికలు,బాలురు, ఇతరత్రా పాఠశాలలో ఉన్న విద్యార్ధులు పరిక్షలను వ్రాయనున్నారు. కేంద్రాల వద్ద బాగా పకడ్బందీ ఏర్పాట్లను చేసినట్లు ఇప్పటికే కొందరు ఉపాధ్యాయులు వెల్లడి చేశారు. అవి ఏరకమైన ఏర్పాట్లు అంటే పరిక్షా కేంద్రాల వద్దకు,పరిసర ప్రాంతాలలోకి పాత్రికేయులకు అనుమతి లేదనే నిబంధనలు. మంచిదే.. కానీ మాస్‌కాపీయింగ్ వంటి ఘటనలు ఏమైనా జరిగే అవకాశం లేదంటారా...? ఐతే అంతా మంచిగానే



జరుగుతుందా...? అనే ప్రశ్నలకు ఏ ఒక్కరూ సమాదానం ఇవ్వలేని పరిస్థితి. ఈ విధంగా ఎందుకు వ్రాయాల్సి వస్తుందనే విషయానికి వస్తే ఇప్పటికే జిల్లా ఉన్నతస్థాయి అధికారులకు టార్గెట్‌లు ఉన్నాయని తెలుస్తుంది. ఆ భారం వివిద పాఠశాలల ఉపాధ్యాయులు, వార్డెన్‌లు, ప్రధాన ఉపాధ్యాయులపై మోపినట్లు సమాచారం. గత 20 రోజుల క్రితం వార్తలను పరిశీలిస్తే పదిలో 100శాతం ఉత్తీర్ణత సాదించలేకపోతే చర్యలు తప్పవని, 10కి10శాతం మార్కులు సాధించాలని జిల్లా కలక్టర్, ఐటిడిఏ పివో గౌతమ్‌పోట్రులు ప్రకటనలు ఇచ్చిన సంగతి గుర్తు చేసుకోవాల్సిందే. గతంలో పరిక్షా సమయాలలో మాస్‌కాపీయింగ్ చేస్తున్నట్లు కొన్ని దినపత్రికలు వార్తలను ప్రచురించాయి.దానితో కేంద్రాలలో విద్యార్ధులకు అసౌకర్యాలు కలిగినట్లు కొందరు విద్యార్ధులు తమ బాధను వెలిబుచ్చారు. బిట్‌పేపర్ లలో వచ్చే మల్టిఫుల్ చాయిస్‌ల వంటి వాటితోనైనా అవలీలలుగా విద్యార్ధులు గట్టెక్కవచ్చనే అభిప్రాయంతో ఉన్నారని తెలిసింది.మరి ఇందుకు సహకరించేదెవరు...?అనే ప్రశ్నకు సమాధానం పాఠకులకు తెలియనిది కాదు. ఇంత జరుగుతున్నాగానీ జిల్లా స్థాయి అధికారులు ఈ మండలంలో ఉన్న ఏ ఒక్క కేంద్రం వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయడంలేదని విద్యార్ధి సంఘాలు ఘోల్లుమంటున్నాయి. మరొక ప్రక్కన మెరిట్ విద్యార్ధులతో పాటుగా సామాన్య విద్యార్ధులకు కూడా సరైన మార్కులు వస్తుండటంతో మిగిలిన విద్యార్ధులు చదివినా ఒక్కటే... చదవకపోయినా ఒక్కటే అనే భావన ఏర్పడుతుందంటున్నారు తల్లిదండ్రులు. కాబట్టి పరిక్షా కేంద్రాల నిర్వాహకులు తగిన జాగ్రత్తలతో పాటు ఏర్పాట్లు కూడా పటిష్టంగా చేయాలని విద్యార్ధుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి

### విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్లాదిరూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని స్ధానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో అశ్వారావుపేటలో కొన్ని కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని అన్నారు.



ఒక్కొక్కటి సమకూరుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నానని అన్నారు. ఈ క్రమంలో మారుమూల ప్రాంతాల్లో సైతం అభివృద్ధి జరిగిందని అన్నారు. చీకట్లో బ్రతుకుతున్నవారికి విద్యుత్ వెలుగుల ఏర్పాటు, కోట్ల రూపాయలతో అంతర్గత రోడ్లు నిర్మాణం జరిగిందన్నారు. నేడు అశ్వారావుపేటలో 24గంటల వైద్య సదుపాయం అందుబాటులో ఉందని అన్నారు. మీరు ఏమి చేశారో అని ప్రశ్నించే వారు తాను నాలుగు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులే సమాధానం చెబుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బండి పుల్లారావు, మోహన్‌రెడ్డి, బిర్రం వెంకటేశ్వరావు, సత్యవరపు సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో ఆరోగ్యానికి లాభదాయకం:ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

చిరుధాన్యాలతో తయారు చేసుకునే వంటకాలు ఆరోగ్యానికి ఎంతో లాభదాయకమని స్ధానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా స్ధానిక రైతువేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ నేపధ్యంలో చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలను ఆయన పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన పెద్దలు అప్పట్లో చిరుదాన్యాలు తినడం వలన ఎంతో ఆరోగ్యకరంగా ఉండే వారిని అన్నారు. ప్రస్తుతం ఫాస్ట్‌ఫుడ్ కల్చర్‌తో కొత్త కొత్త రోగాలు



పుట్టుకొస్తున్నాయని అన్నారు. చిరుధాన్యాల్లో మంచి పోషకాలు ఉన్నాయని కావున చిరుధాన్యాలతో తయారు చేసే పదార్ధాలపై దృష్టిసారించాలన్నారు. అనంతరం చిన్నారులకు వాటర్‌బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి స్వర్ణలత, ఎంపిపి



జల్లిపల్లి శ్రీరామమూర్తి, వైస్ ఎంపిపి ఫణీంద్ర, సిడిపిఓ రోజారాణి, సూపర్‌వైజర్‌లు సౌజన్య, విజయలక్ష్మి, పద్మావతి, వరలక్ష్మి, స్వరాజ్యం, అంగన్‌వాడీ టీచర్‌లు, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధులకు పరీక్ష సామగ్రి పంపిణీ

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:



అశ్వారావుపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్ధులకు పరీక్షా సామగ్రిని శనివారం పంపిణీ చేయడం జరిగింది. పట్టణంలోని గుర్రాలచెరువు రోడ్‌లో గల గురుకుల పాఠశాలలో చదువుతున్న టెన్త్ విద్యార్ధులకు 3వ తేదీ నుండి వార్షిక పరీక్షల నేపథ్యంలో క్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు ఆద్వర్యంలో కంచర్ల రామారావు, కంచర్ల భాస్కరరావుల సహకారంతో ఏర్పాటు చేసిన కంబాక్సులు, స్కెచ్ పెన్నులు, పెన్ను, పెన్సిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేపాక సత్యనారాయణ, కుమార్ రాజ, పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలు కలిగిన ఆహారంతోనే ఆరోగ్య సంరక్షణ

కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

బాల బాలికల ఆరోగ్య విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని ఐసీడీఎస్ సీడీపీవో నారపరాజు దయామణి, డాక్టర్ నెల్లూరి చందన, సూపర్‌వైజర్ వి.లలితమ్మ వైద్యసిబ్బంది,పిల్లల తల్లిదండ్రులను కోరారు. పిల్లలకు,బాలబాలికలకు శుక్రవారం కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షలతోపాటు రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల బరువులు చూడటం జరుగుతుందన్నారు.22మంది బాలబాలికలకు పరీక్షలు చేయడం జరిగిందన్నారు.తల్లిదండ్రులకు పిల్లలకు ఏలాంటి ఆహారం ఇవ్వాలి...? ఎన్నిసార్లు ఇవ్వాలి...? ఎస్‌ఎం, ఎంఎం, ఎస్‌యుడబ్ల్యు పిల్లలు నార్మల్ బరువుకి రావాలంటే ఏలాంటి జాగ్రత్త తీసుకోవాలనే విషయాలపై అవగాహన కల్పించి చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ కళావతి,ఎల్‌టి కల్లూరి ఉమామహేశ్వరావు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 3న పొంగులేటి క్యాంపు కార్యాలయం ప్రారంభం



దమ్మపేట రూరల్ ,ఏప్రియల్ 1 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఈ నెల 3న పొంగులేటి క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి మాజీ యంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రానున్నట్లు అశ్వారావుపేట నియోజకవర్గ పొంగులేటి నాయకులు జారె ఆదినారాయణ శనివారం తెలిపారు. కార్యాలయంలో ముందుగా సాంప్రదాయ పూజలు జరిపారు..ఈ సందర్బంగా యువనాయకులు జెట్టి వెంకటేశ్వరరావు (జెట్టి ) జారెను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు ప్రజలకు అతిదగ్గరగా అందుబాటులో ఉండాలనే లక్ష్యంతోనే జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో తన అనుచర కార్యకర్తలతో కలిసి పొంగులేటి క్యాంప్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో కూడా పూజలు చేసినట్లు తెలిపారు. 3వతేదీన అభిమానులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో యరగొర్ల రాధాకృష్ణ, చామర్తి గోపిశాస్త్రి, సాయిల నర్సింహారావు, పసుమర్తి వీరరాఘవులు (పెద్దబాబు), చిన్నశెట్టి యుగంధర్, వెంకట్రావు, ఆళ్ళ పండుబాబు, యస్కే పాషా తదితరులు ఉన్నారు.

# జిల్లా అటవీ అధికారులను కలిసిన ఎంపిపి



అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

అటవీ అధికారులు హిందు సంఘాల మనోభావాలు దెబ్బతినేలా ఆలయంలో ద్వజస్తంభం ఏర్పాటు చేయడానికి తెచ్చిన దుంగను ముక్కలు ముక్కలుగా నరకడంపై మండలంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కాగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలో అటవీ అధికారులను ఎంపిపి కలుసుకొని విషయాన్ని వివరించారు. హైద్రాబాద్ నుండి వచ్చిన స్పెషల్ ఫారెస్ట్ ఆఫీసర్ సింగ్, భద్రాద్రి జిల్లా సిసి భీమ నాయక్, కన్జర్వేటర్ లక్ష్మణ్ రంజిత్, ఎఫ్‌డిఓ తిరుమలరావులను కలుసుకున్నారు.

# కెసిఆర్ చిత్రానికి పాలాభిషేకం



దమ్మపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాద్యాయుల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి శనివారం క్షీరాభిషేకం చేశారు. కాంట్రాక్ట్ ఉపాద్యాయులకు 12నెలల పరిధిలో పెంచుతూ వేతనాలు విడుదల చేసిన సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల ఉద్యోగులు సిఎం కెసిఆర్, మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రాలకు ఈ పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు రూ.5వేల జీతానికి పనిచేశామని తెలంగాణ వచ్చిన వెంటనే కెసిఆర్ ఉద్యోగుల జీతాలు పెంచి ఆదుకున్నారని అన్నారు. కాగా ఇప్పుడు 12నెలల జీతభత్యాన్ని పని దినాలను పెంచిన కెసిఆర్‌కు తాము రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో టి వెంకటేశ్వర్లు, కె రాంబాబు, నాగేశ్వరావు, కిషన్, రవి, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, ముత్యాలరావు, పాంచాలి, పుష్పలత, రజని, భారతి, దుర్గ పాల్గొన్నారు.

# బిజెపి కుట్రపూరిత విధానాలను తిప్పికొట్టండి

## -రాహుల్‌కి అండగా కాంగ్రెస్

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 1



బిజెపి కుట్రపూరిత విధానాలను తిప్పి కొట్టాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అన్నారు. కారేపల్లిలో మండల కమిటి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షతన కాగడాల ప్రదర్శన, బారీ ర్యాలీ, కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మణియార్ ఎరువుల దుకాణం వద్ద మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని దీనికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ కాగడాల ప్రదర్శన, ఇతర కార్యక్రమాలను 16 రాజకీయ పార్టీల సహకారంతో నిర్వహిస్తుందన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో మోడి అక్రమాలు, ఆదానీ ఆస్తులపై ప్రశ్నించటం మొదలుపెట్టారో అప్పటినుండి దేశంలో కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని ప్రయత్నిస్తోంద న్నారు. ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడోయా త్రతో ప్రజల్లో పెరిగిన ఆదరణను చూసి తట్టుకోలేక లోక్‌సభకు అనర్హత వేటు వేసారని ఆరోపించారు. ప్రజల సొమ్ము దోపిడి గురించి రాహుల్ వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక బిజెపి ప్రభుత్వం భయాందోళనకు గురై నియంత తరహాలో అణిచివేసే ప్రయత్నం మొదలు పెట్టారన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వాదులు రాహుల్‌పై అనర్హత వేటును ఖండించాలన్నారు. వైరా నియోజకవర్గ ఇంచార్జి రాందాస్‌నాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడవెల్లి సంతోష్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్,దేశంలో మోడీ రాచరిక పాలన చేస్తున్నారని, మోడీ రాజ్యాంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని వాటికి గల స్వయంప్రతిపత్తిని దెబ్బదీసు _న్నారని ఆరోపించారు. దేశ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని నియంతృత్వాన్ని గద్దె దింపటం ఖాయమన్నారు మండల అధ్యక్షులు చంద్రప్రకాష్ మాట్లాడుతూ రాహుల్ కుటుంబం భారత దేశ పరిరక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసారన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు జైలుకు పోవడానికి కూడా సిద్దమని రాహుల్ చెప్పిన మాటలు నేడు యువతకు దిక్సూచిగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో యువజన నాయకులు దారావత్ వినోద్, మేదర టోనీ, సురేందర్ మణియార్, సొసైటీ డైరక్టర్ హీరాలాల్, ఎస్‌కె అక్తర్, వీరభద్రం, తాజుద్దీన్, గడ్డమీది రామారావు, గుగులోతు నాగమణి, కడియాల సుదాకర్, గుగులోతు హర్షానాయక్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మస్థైర్యానికి లోనుకాకండి

## సాంఘిక సంక్షేమ గురుకులాన్ని సందర్శించిన పిడిఎస్‌యు జిల్లా బృందం

వైరా, ఏప్రిల్01,ప్రభాతవార్త:



సాంఘిక సంక్షేమ గురుకులంలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థిని టాబ్లెట్స్ మింగి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిందని తెలిసి శనివారం పిడిఎస్‌యు బృందం సందర్శించి విద్యార్థులతో మాట్లాడి మనోధైర్యానినన అందిం చడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణ వలన శనివారం విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిందని అన్నారు. విద్యార్థులకు ధైర్యాన్ని చెప్పాల్సి నటువంటి టీచర్స్ పట్టించుకోవడం వలన గురుకుల విద్యార్థులు మధ్య ఘర్షణ జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను గురుకుల ప్రిన్సిపాల్ కంటే ఉపాధ్యాయులు సుజాత వాస్తవ విషయాలను పక్కదారి పట్టిస్తున్నారని, కావున తక్షణమే జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్‌సివో ప్రత్యూష స్పందించి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందిస్తూనే జిల్లావ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మనోధైర్యం అందించే విధంగా మోటివేషన్ క్లాస్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు దీపిక, వైరా డివిజన్ కార్యదర్శి కిరణ్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి వద్ద వ్యర్థ పదార్థాలు వేయవద్దు: ముళ్ళపాటి

వైరా, ఏప్రిల్01,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో చికెన్, మటన్, చేప దుకాణదారులు వ్యర్థాలను పినపాక బ్రిడ్జి సమీపంలో ఎట్టి పరిస్థితుల్లో వేయవద్దని శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కమీషనర్ అనితలు సూచించారు. పారిశుద్ధ్యానికి ఆటంకం కలిగే వ్యర్థాలు వేసేవారిపై మున్సిపాలిటీ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో పినపాక బ్రిడ్జి వద్ద మాంసాహారానికి సంబంధించిన ఎటువంటి వ్యర్థాలు పడవేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యదేవర శ్రీధర్, ఏదునూరి శ్రీను, కర్నాటి హనుమంతరావు, మడికంటి శివ, మున్సిపాల్ అధికారులు పాల్గొన్నారు.



## అనారోగ్య బాధితునికి ఆర్థిక సహాయం

వైరా, ఏప్రిల్01,ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో లయన్ చార్టెడ్ ప్రెసిడెంట్ పుతుంబాక కృష్ణమూర్తి భార్య పుతుంబాక ఇంద్రాణి హెడ్మాస్టర్ శిష్యుడు మోదుగు గోవిందరావు వైరా మండలం పాలడుగు గ్రామం భద్రాద్రి న్యూస్ పేపర్ జర్నలిస్టు రచయిత, కళాకారుడు, ఇతను అనారోగ్యంతో ప్రస్తుతం బాధపడుతున్నాడని పుతుంబాక ఇంద్రాణి హెచ్‌ఎం అతనికి ఆర్థిక సహాయం రూ.5వేలు ఖానాపురం స్కూల్‌లో గోవిందరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ, విడిజి2ఈ నంబూరి మధు, రీజనల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, చింతనిప్పు వెంకటయ్య, డి.రాము, ఖానాపురం స్కూల్



హెచ్‌ఎం రామకృష్ణ, స్కూల్ టీచర్స్, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.




## సర్పంచ్ కుటుంబానికి భరోసా కల్పించిన ఎంఎల్‌ఏ



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 1

ఖమ్మంలోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సింగరేణి మండలం నానునగర్ తండా సర్పంచ్ మాలోతు రాంజీని శనివారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ పరామర్శించారు. ఇటీవల గత రెండురోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన రాంజీ చికిత్స పొందుతున్న సమాచారాన్ని తెలుసుకున్న ఎంఎల్ఏ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, నర్సింగ్ శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, మర్సకట్ల రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 1



సింగరేణి మండలంలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి జయరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 3నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల్లో 3 పరీక్షా కేంద్రాల నుండి 613 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు చెప్పారు. జెడ్పి హెచ్ఎస్ కారేపల్లి, ఆదర్శ పాఠశాల, కోమట్లగూడెం కేంద్రాలలో 45 మంది సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు చీఫ్ సూపరింటెండ్‌గా బి నామా, వి కాళేశ్వరరావు, బి నారాయణలు విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 144వ సెక్షన్ అమలులో ఉంటుందని పరీక్ష జరిగే సమయంలో జిరాక్స్ ఇంటర్నెట్ సెంటరు మూసి ఉంచాలని తెలిపారు.

## షాదీఖానా మరమ్మత్తులకు సహకరించండి

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 1



కారేపల్లిలో గల షాదీఖానా స్వల్ప మరమ్మత్తులకు సహకరించాలని సింగరేణి జమామసీదు అధ్యక్షులు షేక్ గౌసుద్దీన్ కోరారు. గత ఎంఎల్ఏ మదన్‌లాల్ సహకారంతో రూ. 35 లక్షల వ్యయంతో షాదీఖానా నిర్మాణం పూర్తయిందన్నారు. డైనింగ్,కిచెన్‌రూంలకు కరెంటు లేదని చుట్టూ ఎత్తైన చెట్లు పెరిగి ఇబ్బందికరంగా ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మరమ్మత్తులకు నిదులు మంజూరి చేసేలా చూడాలని కోరారు.

## ఉచిత అల్పాహారం పంపిణీ

వైరా, ఏప్రిల్01,ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ ప్రోగ్రాం క్రింద ఉచిత అల్పాహారాన్ని ధాత యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వైరా బ్రాంచి మేనేజర్ టి.రవిసాగర్, స్టాఫ్ అందజేశారు. ఆర్‌టిసి బస్టాండ్ నందు సుమారు 200 మందికి ఉచిత అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, పిఎంజెఎఫ్ విడిజి2 నంబూరి మధు, రీజనల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, జి.రామకృష్ణ, లగడపాటి బోస్, రామకృష్ణ, శ్రీను, డి.రాము, బ్యాంకు సిబ్బంది ఇందోజు సురేష్, డి.శివకుమార్, డి.వినోద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# పకడ్బంధీగా పదవ తరగతి పరీక్షలు

*కల్లూరు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త*

పకడ్బంధీగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎన్. దామోదర ప్రసాద్ తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి 13వ తేదీ వరకు ఉదయం గం. 9.30 నుంచి గం. 12.30 వరకు పరీక్షలు ఐదు కేంద్రాలలో నిర్వహించబడు తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థినీ విద్యార్థులు 630 మంది హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కల్లూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, గురుకుల కళాశాలలో రెండు కేంద్రాలు, చిన్నకోరుకొండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మొత్తం ఐదు కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు



చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఉదయం గం. 8.30 నుంచి కేంద్రాలకు చేరుకోవచ్చని వివరించారు. పోలీస్, ఆరోగ్య కార్యకర్తలు పరీక్షా కేంద్రాల వద్ద రక్షణ చర్యలు ఏర్పాటు చేయటం జరిగిందని ఎస్సై రఘు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఆశ, ఆరోగ్య కార్యకర్తలను ఏర్పాటు చేయటం జరిగిందని వైద్యులు నవ్యకాంత్, తబస్సుమ్ పేర్కొన్నారు. సిట్టింగ్ స్క్వాడ్ పర్యవేక్షకులు ఒక్కో కేంద్రముకు 50 మంది సిబ్బందిని ఏర్పాటు చేయటం జరిగిందని విద్యాశాఖ అధికారి తెలిపారు. ఎలాంటా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు శాఖల సమన్వయంతో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు విజయవంతంగా ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రశాంతంగా నిర్వహిస్తున్నఆమని తెలిపారు. అదే విధంగా ఆర్టిసి వారు హాల్ టికెట్ చూపెడితే ఉచితం రవానాకు అవకాశం కల్పించినట్లు ఆర్టిసి వారు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా ధైర్యంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో వినియోగించుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా ధైర్యంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలను రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమకు సమాచారం అందించాలని ఎంఇఓ తెలిపారు.

## 58, 59 జీవో దరఖాస్తులకు తేదీ పొడగింపు

*కల్లూరు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 58, 59 జీవో ప్రకారం ఇళ్ళ స్థలాలకు హక్కు పత్రాలను పొందేందుకు ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునేందుకు తేదీని పొడిగించినట్లు ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ శనివారం విలేకర్లకు తెలిపారు. గతంలో 58, 59 జీవోలో దరఖాస్తులు చేసుకుని తిరస్కరణ గురైన దరఖాస్తుదారులు కూడా మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కట్ ఆఫ్ తేది 2020 జూన్ నుంచి అని అర్హులని పేర్కొన్నారు. ఆధార్, పన్ను, చెల్లింపు రశీదు, కరెంట్ బిల్లు, ఏదైనా ఒకటి ఆధారం ఉంటే అర్హులని వివరించారు. డివిజన్ పరిధిలోని కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాలకు సంబంధించిన పేద, నిరుపేద లబ్దిదారులైన అర్హులందరూ దరఖాస్తులు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఆరోగ్య మహిళా అవగాహన సదస్సు



*కల్లూరు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త*

తెలంగాణ గ్రామీన పేదరిక నిర్మూలన సంస్థ ఉషోదయ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతోటి శనివారం స్త్రీ శక్తి భవన్, కల్లూరునందు ఆరోగ్య మహిళా అవగాహన సదస్సు నిర్వహించారు. ఆరోగ్య మహిళా ఆరోగ్యం, ఇంటింటి సౌభాగ్యం పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ అందరికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ సదస్సులో చెన్నూరు ప్రాథమిక వైద్యశాల డాక్టర్ ఇస్రాత్ తబస్సుమ్ ఆరోగ్య మహిళ కార్యక్రమం, మహిళా సంఘాల సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 8 రకాల వైద్య సౌకర్యాల గురించి వివరించారు. చెన్నూరు పిహెచ్‌సిలో ప్రతి మంగళవారం రోజున ప్రతి మహిళ సంఘ సభ్యురాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట రామారావు, సీసీలు వెంకటేశ్వర్లు, వెంకయ్య, సీహెచ్. శ్యామలాదేవి, రాజ్యలక్ష్మి, వెంకట్రావమ్మ, రాధా రుక్మిణి, ఎస్తేరు, ఆనందకుమారి, అపర్ణ లక్ష్మి, గ్రామ సమైక్య సభ్యులు, పాల్గొన్నారు.

## 25కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు

*మరిపెడ, ఏప్రిల్01, ప్రభాతవార్త*

డోర్నకల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో బిటి రోడ్లకు సుమారు 25కోట్లు మంజూరైనట్లు జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు తెలిపారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషితో నిధులు మంజూరైనట్లు తెలిపారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసి వాటి అభివృద్ధికి కోట్ల నిధులను కేటాయిస్తున్న సిఎం కేసీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. మంజూరైన నిధులతో త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలని సీఎం ఆకాంక్ష : సండ్ర



*సత్తుపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలనేదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని ఇందుకోసం "ఆరోగ్య లక్ష్మీ" పథకాన్ని ప్రవేశపెట్టారని స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శనివారం వేంసూరు మండల పరిధిలోని అడసర్లపాడు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా టీచర్లు తయారు చేసిన పోషకాహార పదార్థాలను ప్రదర్శనగా ఉంచారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వీటిని పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఇటువంటి ఆహారం తీసుకోవడం వల్ల రక్త హీనతను తగ్గించి గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతో దోహదపడుతుందని అంగన్‌వాడీ టీచర్లు వీటి ప్రాముఖ్యతను వివరించారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సండ్ర



*సత్తుపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్‌లో శనివారం సాయంత్రం మున్సిపల్ కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలీ ఆధ్వర్యంలో ముస్లీలకు విఫ్తార్ విందు ఇచ్చారు. ఇందులో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతోపాటు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, అంకం రాజులు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం ముస్లీం పెద్దలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బస్‌పాస్‌లు పంపిణి



*తల్లాడ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడ రైతు వేదిక నందు శనివారం ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు దివ్యాంగులకు బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిజికల్ ఛాలెంజ్‌డ్ పర్సన్స్‌ల ఆర్థికాభివృద్ధి కొరకు ఎంతో కృత నిశ్చయంతో పనిచేస్తుందన్నారు. రాయితీ ద్వారా అందించే బస్‌పాస్‌లను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, స్థానిక ఎంపిటిసి చల్లా తిరుమలాదేవి, ఆత్మ డైరెక్టర్ కేతినేని చలపతిరావు, బీఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్లు బద్దం కోటిరెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, ఆ పార్టీ టౌన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు జివిఆర్, సంఘసాని శ్రీనివాసరావు, వార్డు మెంబర్ తేళ్ళూరి రఘు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, మంగాపురం గ్రామ విడిసి చైర్మన్ వరపర్ల ఉదయ్‌కుమార్, తల్లాడ రైతు సమన్వయ సమితి డైరెక్టర్ గుండ్ల వెంకటేశ్వర్లు, ఈశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం




*తల్లాడ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త*

ప్రజల దాహార్తి తీర్చటం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయం అని ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి అన్నారు. శనివారం కల్లూరు వెళ్ళే ప్రధాన రహదారికి ప్రక్కన పంచాయితీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వేసవి కాలం కావటంతో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని, పంచాయితీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయటం శుభపరిణామం అన్నారు. కార్యక్రమానంతరం సర్పంచ్ త్రాగునీరు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, పంచాయితీ ఈఓ వై. సువర్ణ ఉమా, ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, అనంతరామయ్య, తేళ్ళూరి రఘు, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలగవరం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్

*తల్లాడ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త*



మండల పరిధి లోని తెలగవరం అంగన్ వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు అధికారి సిడిపిఓ, సర్పంచ్, సూపర్‌వైజర్లు హాజరై చిరు ధాన్యాల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా చిరు ధాన్యాలతో వండిన వంటకాలను తల్లులకు చూపించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం, గ్రామ పెద్దలు, గర్భిణీ, బాలింతలు, ఎఎన్ఎం, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల సత్యాగ్రహదీక్ష - నరేంద్రమోడి దిష్టిబొమ్మను దహనం





*నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*
ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పై బిజెపి ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటాన్ని నిరసిస్తూ మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రేస్ శ్రేణులు శనివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం చేపట్టారు. బిజేపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న కక్ష సాధింపు చర్యలకు వ్యతిరేకంగా వారు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తూ నినాధాలు చేసారు. ఈ సందర్భంగా ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై ప్రధానమంత్రి నరేంద్రమోడి దిష్టిబొమ్మను వారు దగ్ధం చేసారు. ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పై బిజేపి ప్రభుత్వం

కుట్ర పూరితంగా చేపట్టిన చర్యలకు రాబోయే రోజులలో తగిన మూల్యం చెల్లించక తప్పదని పలువురు కాంగ్రేస్ నాయకులు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్, జిల్లా కాంగ్రేస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, స్ధానిక ఎంపిటిసి మెంబర్-1 బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, స్ధానిక ఎంపిటిసి మెంబర్-2 దోసపాటి కల్పన, స్ధానిక గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్.హుస్సేన్, మండల కాంగ్రేస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, రాయపూడి శ్రీనివాసరావు, గోళ్ళ శ్రీనివాసరావు, గోపి ఉపేందర్, ఎస్‌కే.ఖాజామియా, గుడిబోయిన వెంకటేశ్వర్లు, మాగంసైదులు, జంగం లక్ష్మీనారా యణ, తోళ్ళ బుచ్చాలు, మక్త్యాల రామకృష్ణ, తేజావత్ శివాజీ, రాంబాబు, షేక్.సుబాన్ మియా, మండవ మురళి, వడ్డే జగన్, మీసా నాగేశ్వరరావు, గుండా బ్రహ్మం పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్ధులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ

*నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*
వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్‌వి 106ఏ రీజియన్ ఫైవ్ జోన్ ఫోర్ వాసవి క్లబ్ 2020 నేలకొండపలి ఆధ్వర్యంలో శనివారం రాయగూడెం, బైరవునిపలి, చెరువుమాధారం గ్రామాలలోని ప్రభుత్వ హైస్కూల్స్ నందు పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్ధులకు అవసరమైన పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, హాల్ టిక్కెట్ కవర్‌లను రీజియన్ చైర్మన్ దోసపాటి చంద్రశేఖర్, క్లబ్ అధ్యక్షుడు తెల్లాకుల వెంకటేశ్వరరావు పంపిణీ చేసారు. తమ తల్లిగారైన తెల్లాకుల సుగుణ జ్ఞాపకార్ధం విద్యార్ధులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, హాల్ టిక్కెట్ కవర్‌లను అందచేసే కార్యక్రమం



చేపట్టినట్లు క్లబ్ అధ్యక్షుడు తెల్లాకుల వెంకటేశ్వరరావు చెప్పారు. అలాగే, బైరవునిపల్లి నుంచి ఎగ్జామ్ సెంటర్‌కు ప్రతి రోజు వెళ్ళి వచ్చేందుకు విద్యార్ధులకు ఆటో సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాక, పైన పేర్కొన్న మూడు హైస్కూల్స్‌కు చెందిన విద్యార్ధులు ఎవ్వరైతే పరీక్షలలో స్కూల్ ఫస్ట్ వస్తారో వారికి రూ.వెయ్యి నగదు, సన్మానం జరపనున్నట్లు రీజియన్ చైర్మన్ దోసపాటి చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, మండల కాంగ్రేస్ మహిళా అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్, రేగూరి వాసవి, రీజియన్ కోఆర్డినేటర్ తెల్లాకుల అశోక్, చైర్మన్స్ తెల్లాకుల జయశ్రీ, కొత్త కరుణ, కార్యదర్శి నాగసాయి, వివిద పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ఎదుర్కోలేకే ప్రధాని మోడీ కుట్ర

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి

*ఖమ్మం రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*
రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని ఓ ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో మోడీ అక్రమాలపై, అదాని ఆస్తులపై ప్రశ్నించడం మొదలుపెట్టారో అప్పటి నుంచి బీజేపీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా, కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. దేశంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని, చిన్న పార్టీలను నాశనం చేయడంతో పాటు దేశంలో రాజ్యాంగాన్ని అంతంచేసి అదానీల రాజ్యాంగం తీసుకురావాలని మోడీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, విద్వేషాలు తొలగిపోయి, ప్రేమానురాగాలు పెరిగి దేశమంతా ఏకతాటిపై ఉండి దేశాభివృద్ధి జరగాలనే ఆకాంక్షతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. హిడెన్ బర్గ్ అనే సంస్థ దాకవా అదాని యొక్క ఆస్తులు పెంచడం కోసం డొల్ల కంపెనీలను ఏ విధంగా సృష్టించిందో, దానికి మోడీ ప్రభుత్వం ఎలా సహకరించింది అనే అంశాలపై నివేదిక తయారు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సొమ్ము



దోపిడీ గురించి రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక భయాందోళనకు గురై నియంత తరహాలో అణచివేసే ప్రయత్నం మొదటు పెట్టారని, మోడీ నాశం చేస్తున్న దేశ ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి రాహుల్‌గాంధీ కుటుంబం తమ రక్తాన్ని చిందించిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పార్టీలకతీతంగా ప్రజాస్వామ్య వాదులంతా ఏకతాటిపై ఉండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతినేని వేణు, నారాయణ, చింతమల రవికుమార్, గోన భుజంగరెడ్డి, మద్ది వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైన ఉంది

*కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*
బీజేపీ సర్కార్ నేతృత్వంలో ఖూనీ చేయబడుతున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, ఖమ్మం బి బ్లాక్ అధ్యక్షులు, మండల ఇన్‌చార్జి దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు అన్నారు. పాతలింగాల గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. అఖిల భారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ పై బీజేపీ ప్రభుత్వం కక్ష సాధిపు చర్యలకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గుజరాత్ సూరత్ కోర్టులో 2021లోనే రాహుల్‌గాంధీ పై విచారణ ముగిసిందని ఉద్దేశ్యపూర్వకంగా మళ్ళీ 2022లో ఫిటిషనర్ పుర్నేష్ మోడీ రాహుల్‌గాందీని మళ్ళీ కోర్టుకి పిలిపించాలని, అప్పుడున్న జడ్జీను కోరడంతో ఇన్నిసార్లు ఒక వ్యక్తిని విచారణ పేరిట పిలవడం వేధింపులు కిందకు వస్తుందని, అది నేరమని సదరు జడ్జీ పిటిషనర్‌కి చెప్పడం జరిగిందన్నారు. అయితే పూర్నేష్ మోడీ హైకోర్టుకి వెళ్ళి స్టే తెచ్చుకొని కొన్నాళ్ళపాటు ఆగి ఎప్పుడైతే రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో మోడీ అక్రమాలపై, ఆదాని ఆస్తులపై ప్రశ్నించడం మొదలు పెట్టారో మళ్ళీ కేసును ప్రారంభించి వేను వెంటనే విచారణ రెండు ఏండ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు రావడం జరిగిందని తెలిపారు. ఇదంతా చూస్తుంటే దేశంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ ను దెబ్బతీయాలని, మోడీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

హిడెన్బర్గ్ అనే సంస్థ ఆదాని యొక్క ఆస్తులు ఏ విధంగా డొల్ల కంపెనీలతో కృత్రిమంగా సృష్టించబడ్డది, దానికి నరేంద్రమోడీ ప్రభుత్వం ఏ విధంగా సహకరించిందని ఇలాంటి అనేక అంశాల మీదే నివేదిక తయారు చేయడం జరిగిందని తెలిపారు.




# సిపిఎం నాయకులు రాములమ్మ మృతి



*నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*
చెరువుమాధారం గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు కల్లం రాములమ్మ (70) శనివారం మృతి చెందారు. మృతురాలు రాములమ్మకు కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెలుసుకున్న వెంటనే సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్ మృతురాలు రాములమ్మ మృతదేహంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు, ఎరదేశి నర్సింహరావు, బి.కోటేశ్వరీ, యాకయ్య, రామిరెడ్డి తదితరులు నివాళులు అర్పించారు.

# శ్రీవీరన్నస్వామి జాతర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరణ



*నేలకొండపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*
ఈ నెల 28,29,30 తేదీలలో మూటాపురం గ్రామంలోని శ్రీవీరన్నస్వామి దేవాలయం నందు జరుగనున్న 7వ జాతరను పురస్కరించుకుని శనివారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జాతర వాల్ పోస్టర్లను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మూటాపురం గ్రామ పెద్దలు బాగం హనుమంతరావు, బాగం హేమంతరావు, గుడిమళ్ళ మధు, బాగం కిషన్, ఇంటూరి అశోక్, కోటయ్య, నర్సింహరావు పాల్గొన్నారు.

# గండు సాగర్‌ను పరామర్శించిన గోపాల్‌రెడ్డి


*కామేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*
రామకృష్ణాపురం గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు గండు సాగర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, డాక్టర్ భూక్యా రాంచంద్రనాయక్, మద్దినేని రమేష్‌బాబు, చల్ల మల్లయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, భూక్యా లాలునాయక్, బండి నరసింహారావు, ముక్తి సాంబశివ రావు, నల్లమోతు వెంకట నర్సయ్య, మాలోతు బావుసింగ్, ఆలోతు శవ, ఆలోతు మోహన్, అజ్మీర రమేష్, అజ్మీర్ హరినాయక్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడతాం

*ముదిగొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :*
రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వ వేటులని హేయమైన చర్యగా ఖండిస్తూ మండల పార్టీ నాయకులు కొమ్మినేని రమేష్‌బాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రాహుల్‌గాంధీ పై బీజేపీ ప్రభుత్వం వేసిన అన్వారత వేటుని ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేయబోతున్నామన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్‌చార్జీ ఖమ్మం 8వ డివిజన్ కార్పొరేట్ లకావత్ సైదులు స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు, బి బ్లాక్ ఇన్‌చార్జీ కందిమల్ల వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేంద్రం, మండల నాయకులు అన్ని గ్రామాల ముఖ్య నాయకలు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలపై సమగ్ర నివేదికలు అందజేయాలి

**- టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్**



**కొత్తగూడెం, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:**

అకాల వర్షాలు, గాలి దుమారాల వల్ల దెబ్బతిన్న పంటలపై సమగ్ర నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శనివారం ఉదయం వరదల వల్ల జరిగిన పంట నష్టం గణన ప్రక్రియపై వ్యవసాయ, ఉద్యాన అధికారులతో క్యాంపు కార్యాలయం నుంచి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గత నెల 16 నుంచి 21వ తేదీ వరకు వచ్చిన అకాల వర్షాలు, గాలి దుమారాల వల్ల పంట దెబ్బతిన్న రైతులకు పరిహారం అందించేందుకు చేపడుతున్న గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు., పంట నష్టపోయిన ప్రతీ ఒక్క రైతుకు పరిహారం అందించేందుకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు గణన ప్రక్రియను చేపట్టాలన్నారు. గణన ప్రక్రియపై వ్యవసాయ, ఉద్యాన అధికారులకు సమగ్రమైన అవగాహన ఉండాలన్నారు. పంటనష్టపోయిన కౌలు రైతుకు పరిహారం చెల్లించడం కోసం చేపట్టిన ఈ గణన ప్రక్రియ మూడు రోజుల్లో పూర్తి చేసి వ్యసాయ విస్తరణ, మండల వ్యవసాయాధికారులతో పాటు సహాయ సంచాలకులు ఇచ్చిన నివేదికను వ్యవసాయ, ఉద్యాన అధికారులు ధృవీకరణ చేయాలని అన్నారు. పరిహారం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నందున నష్టపోయిన రైతుల భూముల సర్వే నంబర్, బ్యాంకు, ఐఎఫ్ఎస్‌సీ, ఆధార్ నంబర్, కుల వివరాలను నమోదు చేయాలని చెప్పారు. జిల్లాలో 2600 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశారని, క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ నిర్వహించి జాబితా తయారు చేయాలని అన్నారు. భోగస్ నివేదికలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణన ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేకంగా విజిలెన్స్ టీములను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గణన ప్రక్రియ నిర్వహనకు ప్రతీ క్లస్టర్‌కు ప్రొఫార్మాను అందజేయడం జరిగిందని చెప్పారు. ఎంత విస్తీర్ణంలో పంట నష్టం వాటిల్లిందో పక్కాగా లెక్కలు వేయాలని, నష్టం ఎక్కువగా జరిగిన క్లస్టర్లలో గణన ప్రక్రియ పూర్తి చేసేందుకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం అన్ని మండలాల్లో సర్వే ప్రక్రియ నిర్వహణ, పంట నష్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి మరియన్నలు పాల్గొన్నారు.

# విద్యుత్ హై టెన్షన్ తీగల పట్ల జాగ్రత్తలు వహించాలి

**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**

విద్యుత్ హైటెన్షన్ తీగల పట్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. ట్రాన్స్‌కో ద్వారా 132కెవి ఖమ్మం నుండి ఆర్టీఎస్ఎస్ వరకు ఖమ్మం, కూసుమంచి లకు విద్యుత్ పంపిణీ నిమిత్తం హై టెన్షన్ లైన్ 1976లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భారత విద్యుత్ చట్టం 1956లోని 80వ రూల్ ప్రకారం హై టెన్షన్ లైన్లకు కనీస క్లియరెన్స్ పాటించాలని సంబంధిత ప్రాంతాల ప్రజలకు సూచించారు. అదేవిధంగా కారిడార్‌కు 132కెవి హై టెన్షన్ లైన్‌కు టవర్ మధ్య నుండి ఇరువైపులా 13.5 మీటర్ల కనీస క్లియరెన్స్‌గా 4.6 మీటర్లు పాటించాలని ఆయన తెలిపారు. హారిజంటల్ కనీస క్లియరెన్స్‌గా 2.9 మీటర్లు, వర్టికల్ కనీస క్లియరెన్స్‌గా 4.6 మీటర్లు పాటించాలన్నారు. కనీస క్లియరెన్స్ ఖచ్చితంగా పాటించాలని, ఎటువంటి నిర్మాణాలు, కార్యకలాపాలు చేపట్టకూడదని, ప్రమాదాలు జరుగకుండా, ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆల్‌టైం రికార్డుగా సింగరేణి బొగ్గు ఉత్పత్తి, ఓబీ తొలగింపు




**- లక్ష్యాల సాధనలో అనేక మైలురాళ్లను దాటిన సంస్థ**



**కొత్తగూడెం, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ మార్చి 31తో ముగిసిన 2022-23 ఆర్థిక సంవత్సరంలో తన 13 దశాబ్దాల చరిత్రలోనే అత్యుత్తమ గణాంకాలను నమోదు చేసింది. సంస్థ సీఎండీ శ్రీధర్ సంస్థ సాధించిన ప్రగతిపై శనివారం కార్మికులకు అభినందనలు తెలుపుతూ వివరాలు వెల్లడించారు. సంస్థ చరిత్రలోనే అత్యధికంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 671 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో సాధించిన 650 లక్షల టన్నుల ఉత్పత్తిపై 3.25 శాతం అధికం. కాగా చరిత్రలోనే అత్యధికంగా సింగరేణి 418 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీను తొలగించి సరికొత్త రికార్డును లిఖించింది. 2017-18లో సాధించిన 392 మిలియన్ క్యూబిక్ మీటర్లపై దాదాపు 7 శాతం అధికం కావడం విశేషం. బొగ్గు రవాణాలో గత ఏడాది కన్నా 2 శాతం వృద్ధితో 667 లక్షల టన్నుల రవాణా జరిపింది. తెలంగాణతో పాటు ఎనిమిది రాష్ట్రాల్లో గల విద్యుత్ కేంద్రాలకు, సుమారు 2 వేల పరిశ్రమలకు బొగ్గును సరఫరా చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో గత నాలుగు దశాబ్దాల కాలంలో ఎన్నడూ నమోదు కాని భారీ వర్షాలు కురిసి ఉత్పత్తి ఆటంకం కలిగినప్పటికీ కార్మికులు, అధికారుల సమన్వయంతో అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని సీఎండీ శ్రీధర్ పేర్కొన్నారు. ఇదే ఒరవడితో ఈ ఆర్థిక సంవత్సరంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఎస్‌టీపీపీ ప్రారంభమైన ఆరేళ్లలో ఇప్పటి వరకు 57,752 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి 54,278 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను రాష్ట్ర గ్రిడ్‌కు అనుసంధానం చేశారని చెప్పారు. థర్మల్ విద్యుత్‌లోనూ సింగరేణి సంస్థ నంబర్‌వన్‌గా నిలుస్తోందని చెప్పారు.

# సమిష్టిగా సమస్త నిర్దేశిత లక్ష్యాలు సాధించాం

**-అత్యధికంగా 126.66లక్షల టన్నుల బొగ్గు రవాణా**

**-మణుగూరు ఏరియా చరిత్రలో రికార్డు**

**-2023-24కు ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 119.5 లక్షల టన్నులు**

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:




పక్కా ప్రణాళికతో సంస్థ నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు సమిష్టిగా పని చేశామని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఏరియాకు 2022-23 సంవత్సరానికి గాను సంస్థ నిర్ధేశించిన 116 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 118.87లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు, ఏరియాలో 102 శాతం ఉత్పత్తి నమోదైనట్లు ఆయన తెలిపారు. అత్యధికంగా మణుగూరు ఏరియా నుండి 126.66లక్షల టన్నుల బొగ్గు రవాణ చేసి చరిత్ర సృష్టించామన్నారు. ఇందులో రైల్వే ద్వారా 72,09,703 టన్నులు, రోడ్డు ద్వారా 48,43,624 టన్నులు, రోప్ వే ద్వారా 6,12,702 టన్నులు బొగ్గు ట్రాన్స్‌పోర్ట్ జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఓబీ 150.15లక్షల క్యూబిక్ మీటర్లు వెలికితీయడం జరిగిందన్నారు. ఏరియాకు 2023-24 సంవత్సరానికి సంస్థ నిర్ధేశించిన 119.5లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి పక్కా ప్రణాళికతో సాధిస్తామన్నారు. మణుగూరు ఏరియాను ట్రాన్స్‌పోర్టు, ప్రొడక్షన్‌లో అగ్రభాగాన నిలిపిన ఏరియా అధికారులు, కార్మికులు, ఉద్యోగులు, సూపర్‌వైజర్లకు యూనియన్ల ప్రతినిధులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏజీఎం(కేపీయూజీ) నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీయర్ ఎం.నర్సి రెడ్డి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావ్, మణుగూరు ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాసచారి, డీవైసీఎంవో మేరీ కుమారి, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్ రాజు, సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీర్‌రుద్దీన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

# హృద్రోగికి పునర్జన్మను ప్రసాదించిన డాక్టర్ గడల

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన జనార్ధన్‌రావుకు డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కార్పోరేట్ ఆస్పత్రిలో 20 లక్షల విలువైన పలు శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. మరో హృద్రోగి మహ్మద్ యాకూబ్ ఆలీకి అత్యంత ఖరీదైన యాంజియో ప్లాస్టి శస్త్ర చికిత్సలు అపోలో కార్పోరేట్ ఆస్పత్రిలో విజయవంతం చేయించారు. అనంతరం బాధిత కుటుంబాలు మాట్లాడుతూ... మా పాలిట దైవంగా మారి అత్యంత ఖరీదైన వైద్యం అందించినందుకు డాక్టర్ గడల శ్రీనివాసరావుకు, జీఎస్ఆర్ ట్రస్టుకి ఎప్పటికీ రుణపడి ఉంటామని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.